తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గడ్డం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
సోమవారం
16 సెప్టెంబర్ 2024
సంపుటి : 02
సంచిక : 97
పేజీలు : 12
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## రాహుల్‌ను ప్రధాని చేయడమే మన లక్ష్యం

- ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి
- 2023 సెమీ ఫైనల్స్‌లో గెలిచాం ఫైనల్స్ గెలవాలి
- రాష్ట్రం నుంచి 15 ఎంపీ స్థానాలు గెలవాలి : సీఎం రేవంత్
- టీపీసీసీ అధ్యక్షులుగా మహేష్ కుమార్ బాధ్యతల స్వీకరణ

హైదరాబాద్

ప్రభుత్వం అనేక ప్రజోపయోగ కార్యక్రమాలను అమలు చేస్తున్నదనీ, వాటిని క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. ఆదివారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో టీపీసీసీ నూతన అధ్యక్షులుగా మహేష్ కుమార్ గౌడ్ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం నిర్వహించిన సభలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ 2023లో రాష్ట్రంలో సాధించిన గెలుపు సెమీ -మిగతా 2 లో



## కేజ్రీవాల్ రాజీనామా?

- రెండు రోజుల్లో సీఎం పదవి వదిలేస్తా ఢిల్లీ ముఖ్యమంత్రి
- పబ్లిసిటీ స్టంట్ : బీజేపీ, కాంగ్రెస్

న్యూఢిల్లీ బ్యూరో

ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను రెండు రోజుల్లో సీఎం పదవికి రాజీనామా చేస్తానని ప్రకటించారు. నిర్దోషిగా నిరూపించుకునేంత వరకు, నిజాయితీ పరుడినని ప్రజలు విస్పష్ట తీర్పు ఇచ్చేవరకూ సీఎం పగ్గాలు చేపట్టబోనని చెప్పారు. ఢిల్లీ మద్యం పాలసీకి సంబంధించిన కేసులో సుప్రీంకోర్టు కేజ్రీవాల్‌కు బెయిల్ మంజూరు చేయడంతో ఆరు నెలల తర్వాత శుక్రవారం ఆయన తీహార్ జైలు నుంచి విడుద లయ్యారు. ఆదివారం ఢిల్లీలోని ఆప్ కార్యాల యంలో పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి కేజ్రీవాల్ ప్రసంగించారు. ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) కష్టాల్లో ఉన్నప్పుడు సాక్షాత్తు భగవం తుడే తమతో ఉండి ముందుకు నడిపించాడని అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. దేవుడిచ్చిన ధైర్యంతో శత్రువులతో పోరాడతానని తెలిపారు. ఆప్ నాయకులు సత్యేందర్ జైన్, అమానతుల్లా ఖాన్ ఇంకా జైల్లోనే ఉన్నారని, -మిగతా 2 లో



## విమోచనా దినోత్సవాన్ని ఎందుకు నిర్వహించట్లేదు?

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో ఫొటో ఎగ్జిబిషన్ ప్రారంభం

హైదరాబాద్

కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ విమోచనా దినోత్సవాన్ని ఎందుకు నిర్వహించట్లేదని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రశ్నించారు. ఆదివారం సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (సీబీసీ) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను ఆయన ప్రారంభించారు. రాజ్యసభ ఎంపీ డాక్టర్ లక్ష్మణ్, పలువురు నేతలతో కలిసి తిలకించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. నిజాం నిరంకుశ -మిగతా 2 లో

## మహిళా కాంగ్రెస్‌కు 40 ఏళ్లు

రాహుల్ గాంధీ ప్రశంసలు



న్యూఢిల్లీ : అఖిల భారత మహిళా కాంగ్రెస్ (ఎఐఎంసి) ఆదివారం 40వ వార్షికోత్సవాన్ని -మిగతా 2 లో



## రుణమాఫీపై సర్కార్ లెక్కలన్నీ అబద్ధాలే

సీఎం రేవంత్ సమస్యలను పక్కదారి పట్టించేందుకే బూతు పురాణం

మాజీమంత్రి హరీశ్‌రావు ధ్వజం



హైదరాబాద్

రాష్ట్రంలో ప్రజలెదుర్కొంటున్న సమస్యలను పక్కదారి పట్టించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిగజారి మాట్లాడుతున్నారని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆన్నారు. సీఎం తనపై చేసిన వ్యాఖ్యలకు ఆయన తీవ్రంగా స్పందించారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో -మిగతా 2 లో



## జార్ఖండ్‌కు పెను ముప్పు

-జార్ఖండ్‌కు పర్యటనలో ప్రధాని మోడీ

రాంచీ : బంగ్లాదేశీయులు, రోహింగ్యాల చొరబాట్లతో జార్ఖండ్‌కు పెను ముప్పు పొంచివుందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆందోళన వ్యక్తం చేశారు. త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జార?ండ్‌లో ఆయన ఆదివారం పర్యటించారు. జెంషెడ్‌పూర్‌లో నిర్వహించిన బహిరంగ సభలో -మిగతా 2 లో

## ఫార్మాసిటీ ఉన్నట్టా? లేనట్టా?




- స్పష్టత ఇవ్వండి
- కొనసాగించకపోతే భూములు రైతులకిచ్చేయాలి
- లేకపోతే బీఆర్ఎస్ పోరాటమే : కేటీఆర్

హైదరాబాద్,

హైదరాబాద్‌లో తలపెట్టిన ఫార్మాసిటీ ప్రాజెక్ట్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తుందా? లేదా? అన్నదానిపై స్పష్టత ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డిని బీఆర్ఎస్ వరింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. ఈ ప్రాజెక్ట్‌ను ప్రభుత్వం కొనసాగిస్తుందో? లేదో? స్పష్టత ఇవ్వాలని రాష్ట్ర హైకోర్టు కోరిన నేపథ్యాన్ని గుర్తుచేస్తూ.. విధానపరమైన నిర్ణయాన్ని వెల్లడించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు సీఎంకు లేఖ రాశారు. లైఫ్ సైన్సెస్, ఫార్మారంగాల్లో హైదరాబాద్‌ను అంతర్జాతీయంగా నంబర్ వన్‌గా నిలిపే ఉద్దేశంతో 9.7 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టేలా ఫార్మాసిటీ ప్రాజెక్ట్‌ను -మిగతా 2 లో

## నేడు రాజీవ్‌గాంధీ విగ్రహావిష్కరణ



న్యూఢిల్లీ బ్యూరో

దివంగత ప్రధానమంత్రి రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని సోమవారం సాయంత్రం 3.45 గంటలకు హైదరాబాద్ సచివాలయం ముందు ఆవిష్కరించున్నారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డితో పాటు, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఏఐసీసీ ఇన్‌ఛార్జి దీపాదాస్ మున్షీ, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రభుత్వ సలహాదారులు, మేయర్లు, అనుబంధ సంఘాల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొననున్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని హైదరాబాద్ ఇన్‌ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు.

# రాహుల్‌ను ప్రధాని చేయడమే మన లక్ష్యం

(మొదటి తరువాయి)

ఫైనల్స్‌లో గెలుపు మాత్రమేననీ, 2028లో జరగబోయే ఫైనల్స్‌లో గెలిచేందుకు నిబద్ధతతో ముందుకెళ్లాలని సూచించారు. రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కదలాలని పిలుపునిచ్చారు. అప్పటి వరకు విశ్రమించొద్దనీ, సెలవు తీసుకోవద్దని కోరారు.

పేదల కష్టాలు తీర్చాలని కాంగ్రెస్ అధినాయకురాలు సోనియాగాంధీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేస్తున్నామని తెలిపారు. మహిళలకు ఉచితంగా ఆర్టీసీ బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ కవరేజీ రూ.10 లక్షల పెంచడం, రైతు రూ.2 లక్షల రుణమాఫీ చేసినట్టు తెలిపారు. రాబోయే పంటల్లో సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇచ్చేందుకు బడ్జెట్‌లో రూ.2,000 కోట్లు కేటాయించినట్టు తెలిపారు. ఇప్పటికే 30 వేల ఉద్యోగాల నియామకాలు పూర్తి చేశామనీ, మరో 35 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇచ్చినట్టు చెప్పారు. ఈ ఏడాది చివరల్లో మరో 35 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇవ్వనున్నట్టు వెల్లడించారు. త్వరలోనే ట్రిబుల్ ఆర్ ప్రాజెక్టుకు అనుమతి వస్తుందని సీఎం వెల్లడించారు.

**సన్నాసి ఎక్కడ దాక్కున్నాడు?**

రైతు రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తానని ఒక సన్నాసి సవాల్ విసిరారనీ, ఆ సన్నాసి ఎక్కడ దాక్కున్నాడని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. ఆ సన్నాసి రాజీనామా చేస్తే సిద్దిపేట పీడ విరగడవుతుందనీ, దూలంలాగా పెరిగినా దూడకున్న తెలివి లేదని ఎద్దేవా



చేశారు. కాంగ్రెస్ కార్యకర్తలు చాలా మంచోళ్లు. ఎవరైనా వారి జోలికొస్తే ఊరుకోరు అని హెచ్చరించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు కోసం రాష్ట్ర నాయకత్వం కదులుతుందని భరోసానిచ్చారు.

మహేష్ వెనుక నేనున్నా మహేష్ కుమార్ గౌడ్ సౌమ్యుడు. టీపీసీసీ అధ్యక్షునిగా వచ్చారు. తాము రాష్ట్రంలో రెచ్చిపోవచ్చని ఎవరూ భ్రమలు పెట్టుకోవద్దని సీఎం హెచ్చరించారు. మహేష్ కుమార్ గౌడ్ వెనుక తానున్న సంగతి గుర్తుపెట్టుకోవాలన్నారు. ముఖ్యమంత్రిగా, టీపీసీసీ అధ్యక్షునిగా రెండు బాధ్యతలకు సమయం సరిపోవడం లేదన్నారు. అందుకే తానే పార్టీ అధ్యక్షునిగా పూర్తి సమయం ఇచ్చే నాయకున్ని నియమించాలని తానే కోరినట్టు తెలిపారు.

**బలహీనవర్గాలకు సముచిత స్థానం**

బలహీనవర్గాలకు సమూచిత స్థానం లభించాల్సి ఉందని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. బీసీ జనాభా లెక్కలు తీసి, వారికి రావాల్సిన వాటా వారికి ఇవ్వాల్సి ఉందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వారిని గెలిపించుకుంటామన్నారు.

ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ కార్యకర్తల శ్రమను గౌరవిస్తూ వారి అభిప్రాయాల మేరకు నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. కష్టపడే కార్యకర్తలకు కాంగ్రెస్‌లో గుర్తింపు ఉంటుందనేందుకు మహేష్ కుమార్ గౌడ్ నియామకమే నిదర్శనమని తెలిపారు. టీపీసీసీ మాజీ అధ్యక్షులు, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలుగు రాష్ట్రాల్లో ఇతర పార్టీల్లో ఒక కుటుంబం, ఒకే సామాజికవర్గానికి చెందిన వారికే నాయకత్వం ఉంటుందని విమర్శించారు. సామాజిక న్యాయానికి కట్టుబడి ఉన్నట్టు ఏఐసీసీ నిరూపించిందని తెలిపారు. పీసీసీ మాజీ అధ్యక్షులు వి.హనుమంతరావు మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో కార్యకర్తలపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని కోరారు. కులగణన చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఏఐసీసీ ఇన్‌ఛార్జి దీపాదాస్ మున్షీ మాట్లాడుతూ బీజేపీ మత విద్వేష రాజకీయాలను ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు.

# రుణమాఫీపై సర్కార్ లెక్కలన్నీ అబద్ధాలే

(మొదటి తరువాయి)

ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీఎంపై నిప్పులు చెరిగారు. "రెండు రకాల వరదలతో ప్రజలు తిప్పలు పడుతున్నారు. ఒకటి వర్షాలతో వచ్చిన వరద అయితే, రెండు చిల్లర ముఖ్యమంత్రి అబద్దాల వరద. వరదలతో వచ్చిన బురదను కడుక్కోగలుగుతున్నం. కానీ ముఖ్యమంత్రి నోటి నుంచి వస్తున్న మురుగు బురదను మాత్రం కడగలేకపోతున్నాం. మోరీల కంపును మించి పోయింది ముఖ్యమంత్రి నోటి కంపు. రాజీనామా చేస్తానన్న సన్నాసి ఎక్కడ దాక్కున్నాడని మాట్లాడుతుండు. నేను నీ గుండెల్లో దాక్కున్నా. అనుక్షణం రుణమాఫీ గురించి గుర్తు చేస్తా. సర్కార్ మెడలు వంచి సగం రుణమాఫీ చేయించాను. మిగతా సగం రుణమాఫీ చేసేంత వరకు వెంట పడుతూనే ఉంటా. రాష్ట్రంలో 42 లక్షల మందికి రుణమాఫీ జరిగేదాకా నిద్ర పోను" అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. నా ఎత్తు గురించి మాట్లాడుతున్న సీఎం, తన ఎత్తు గురించి కూడా ఆలోచించాలని గుర్తు చేశారు. నేను తెలంగాణ ఉద్యమంలో తాటి చెట్టంత ఎదిగా, నువ్వు మాత్రం వెంపలి చెట్టంత కూడా ఎదుగలేదంటూ విమర్శించారు. లిల్లీపుట్ అని నేను ఆనలేనా? సన్నాసి అని నేను అనలేనా అంటూ? ఎదురు దాడి చేశారు.



నా ఎత్తు గురించి ఆలోచించడం మానేసి రైతుల గురించి ఆలోచించాలని సూచించారు. రూ.4,000 పించన్, మహిళలకు రూ. 2,500 , ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాలు, రైతు భరోసా, సన్నాలకు బోనస్ ఎక్కడ అమలు చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజలు ఎక్కడ హామీలను నిలదీస్తారోననే భయంతో డైవర్షన్ రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. "అసలు ఫోర్త్ సిటీ ఎక్కడిది? గత సర్కార్ రూ.1500 కోట్లు ఖర్చుపెట్టి 12 వేల ఎకరాలను పార్మాసిటీ కోసం సేకరించింది. అందులో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసేందుకు ప్రయత్నిస్తున్నావు..కాంగ్రెస్ అధికారంలోకి వస్తె ఫార్మా సిటీ భూములు వాపస్ అన్నావు. అయితే పార్మాసిటీ పెట్టు, లేదంటే భూములు ఇవ్వు. ఈ డ్రామా ఏమిటి" అని నిలదీశారు. అదృష్టం బాగుండి గెలిచిన రేవంత్ రెడ్డి, మరోసారీ సీఎం అవుతానని పగటి కలలు కంటున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ రెండో సారీ అధికారంలోకి వచ్చిన చరిత్ర ఇటీవల కాలంలో లేదని గుర్తు చేశారు. రేవంత్ అసమర్ధ పాలన వల్ల రాష్ట్రంలో శాంతి భద్రతలు దెబ్బతిన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. తొమ్మిది నెలల్లో తొమ్మిది మత కలహాలు జరుగాయని గుర్తు చేశారు. ప్రతిపక్షాలపై బూతు పురాణాలు మానేసి ప్రజల గురించి ఆలోచించాలని హితవు పలికారు.

# ఫార్మాసిటీ ఉన్నట్టా? లేనట్టా?

(మొదటి తరువాయి)

కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిందని తెలిపారు. ఇప్పటికే ఫార్మాసూటికల్స్ ఉత్పత్తుల్లో దేశంలోనే తెలంగాణ 40 శాతం వాటా కలిగి ఉన్నదని, వెయ్యికి పైగా లైఫ్‌సెన్సెన్స్ కంపెనీలకు అడ్డాగా మారిందని.. ఏటా 80 బిలియన్ డాలర్ల ఉత్పత్తులను తయారుచేస్తున్నదని వివరించారు. ఇలాంటి కీలకమైన రంగాన్ని మరింత ప్రోత్సహిస్తే రాష్ట్రానికి ఆదాయం పెరగటంతో పాటు మన యువతకు భారీగా ఉపాధి అవకాశాలు కల్పించవచ్చని తెలిపారు. 5 లక్షల మందికి ప్రత్యక్ష ఉపాధి అందించవచ్చన్న భావనతో ఈ ప్రాజెక్ట్ చేపట్టినట్టు వెల్లడించారు. దీనికోసం భూ సేకరణ కూడా పూర్తిచేశామని గుర్తుచేశారు.

**రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీయొద్దు**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రానికి పెద్దఎత్తున మేలు చేసే ఫార్మాసిటీ ప్రాజెక్ట్‌పై గందరగోళం నెలకొన్నదని కేటీఆర్ ఆవేదన వ్యక్తంచేశారు. హఠాత్తుగా ఈ ప్రాజెక్ట్‌ను రద్దు చేస్తున్నట్టు సీఎం ప్రకటించటంతో ఫార్మాసిటీలో పెట్టుబడులు పెట్టే సంస్థలు ఆందోళన చెందాయని తెలిపారు. ఉద్యోగాలు వస్తాయని భావించిన యువత, బతుకులు బాగుపడుతాయని భూములు ఇచ్చిన రైతుల్లో గందరగోళం నెలకొన్నదని వెల్లడించారు. ప్రాజెక్ట్ కోసం రైతులు ఇచ్చిన భూములను ఇతర అవసరాలకు వాడతామని ప్రభుత్వం చెప్తుండటం రైతుల్లో ఆందోళన కలిగిస్తున్నదని అన్నారు. ప్రభుత్వం



ఫార్మాసిటీ ప్రాజెక్ట్‌ను కొనసాగిస్తే గత ప్లాన్ ప్రకారం గానీ, మరింత విస్తరించేలా ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లాలని కోరారు. మొండిపట్టుదలకు పోయి రాజకీయాల కోసం తెలంగాణ ప్రయోజనాలను దెబ్బ తీయవద్దని సూచించారు.

**రద్దు చేస్తే రైతులకు భూములివ్వాలి**

ప్రాజెక్ట్‌ను రద్దు చేయాలని ప్రభుత్వం భావిస్తే భూములు ఇచ్చిన రైతులకు వాటిని వెంటనే అప్పగించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఇతర అవసరాలకు వాడుతామంటే రైతులతో పాటు బీఆర్ఎస్ సైతం ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలు రాష్ట్ర ప్రజల ప్రయోజనాలు, కొత్త పరిశ్రమలు రాష్ట్రానికి వచ్చేలా ఉండాలని స్పష్టంచేశారు. ప్రాజెక్ట్‌ను రద్దు చేయాలని భావిస్తే లైఫ్‌సెన్సెన్స్‌కు రాష్ట్రాన్ని కేరాఫ్ అడ్రస్‌గా మార్చే అవకాశాన్ని కోల్పోతామని ఆందోళన వ్యక్తం చేశారు. రేవంత్ ప్రభుత్వ అస్తవ్యస్థ విధానాలు, అనిశ్చితి, తొందరపాటు నిర్ణయాలతో రాష్ట్ర పురోగతి దెబ్బతింటున్నదని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వ నిర్ణయాలు రాష్ట్ర ప్రయోజనాలు కాపాడేలా ఉండాలని ఆకాంక్షించారు.

# కేజ్రీవాల్ రాజీనామా?

(మొదటి తరువాయి)

త్వరలోనే వారు కూడా బయటకు వస్తారని ఆశిస్తున్నట్టు తెలిపారు. రెండు రోజుల్లో సీఎం పదవికి రాజీనామా చేస్తానని ప్రకటించి, నిర్దోషిగా నిరూపించుకునేంత వరకు, ప్రజలు విస్పష్ట తీర్పు ఇచ్చేవరకూ అధికార పగ్గాలు చేపట్టబోనని ప్రతినబూనారు. కేజ్రీవాల్ అమాయాకుడా..? దోషా..? అని తాను ఢిల్లీ ప్రజలను అడగ దలుచుకున్నానన్నారు. ఢిల్లీ నూతన ముఖ్య మంత్రిని ఎన్నుకునేందుకు ఆప్ ఎమ్మెల్యేలతో రెండు రోజుల్లో సమావేశం ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. వచ్చే ఏడాది ఆరంభంలో జరిగే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలను మహారాష్ట్రతో పాటు ఈ ఏడాది నవంబర్‌లో నిర్వహించాలని కేజ్రీవాల్ డిమాండ్ చేశారు. కేజ్రీవాల్ రాజీనామాపై పార్టీ సీనియర్ నేత రాఘవ్ చద్దా స్పందించారు. కేజ్రీవాల్ తన పదవిని త్యజించి అగ్నిపరీక్షకు సిద్ధమయ్యారని వ్యాఖ్యానించారు. ఆప్‌కు ఓటు వేయడంతో కేజ్రీవాల్ నిజాయితీపరుడని ఢిల్లీ ప్రజలు నిర్ధారించనున్నారని ధీమా వ్యక్తం చేశారు. బాలీవుడ్ నటుడు అమితాబ్ బచ్చన్ దీవార్ మూవీలోని సన్నివేశాన్ని తలపిస్తూ ఢిల్లీ ప్రజలు కేజ్రీవాల్ అమాయకుడని తమ చేతిపై రాసుకోవాలని చద్దా కోరారు. కజ్రీవాల్ ప్రకటన ఓ పబ్లిషింగ్ స్టంట్, ఎన్నికల ఎత్తుగడ : విమర్శించిన బీజేపీ, కాంగ్రెస్ కేజ్రీవాల్ ప్రకటన పబ్లిసిటీ స్టంట్, ఎన్నికల ఎత్తుగడ మాత్రమేనని కాంగ్రెస్, బీజేపీలు తప్పుపట్టాయి. తన ఇమేజ్‌ను కాపాడుకునే ప్రయత్నంలో భాగమేనని బీజేపీ జాతీయ ప్రతినిధి ప్రదీప్ భండారి విమర్శించారు.

# మహిళా కాంగ్రెస్‌కు 40 ఏళ్లు

(మొదటి తరువాయి)

నిర్వహించుకుంది. ఈ సందర్భంగా ఎఐఎంసి నాయకులు, సభ్యులపై కాంగ్రెస్ నాయకులు, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ ప్రశంసలు కురిపించారు. గత 40 ఏళ్ల నుంచి న్యాయం కోసం భయంలేని స్వరాన్ని ఎఐఎంసి వినిపిస్తోందని అన్నారు. అలాగే 40వ వార్షికోత్సవం సందర్భంగా జాతీయ స్థాయిలో సభ్యత్వ నమోదును ప్రారంభించినందుకు ఎఐఎంసిని రాహుల్ అభినందించారు. 1984 కాంగ్రెస్ బెంగళూరు మహాసభలో ఎఐఎంసి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అప్పటి నుంచి కాంగ్రెస్ పార్టీల్లో అత్యంత చురుకైన సంస్థగా ఉందన్నారు. భారత్ జోడో యాత్ర, భారత్ జోడో న్యాయ యాత్ర సమయంలో మార్పు కోరుకుంటున్న గొప్ప మహిళలను దేశమంతటా కలిసానని రాహుల్ చెప్పారు. వీరంత మార్పులను తీసుకురావడానికి అభిరుచి, పట్టుదల, నిబద్ధతతో ఉన్నారని చెప్పారు. అలాగే సభ్యత్వ నమోదు తరువాత దేశస్థాయిలో నాయకత్వ శిక్షణా కార్యక్రమం ఉందని ఉందని తెలుసుకోవడం సంతోషంగా ఉందన్నారు.

# విమోచనా దినోత్సవాన్ని ఎందుకు నిర్వహించట్లేదు?

(మొదటి తరువాయి)

పాలనకు వ్యతిరేకంగా, తెలంగాణ విముక్తి కోసం చేసిన పోరాటాలు, సమర యోధుల త్యాగాలను కండ్లకు కట్టినట్టు ఎగ్జిబిషన్‌లో చూపెట్టారన్నారు. కొమరంభీమ్, ఐలమ్మ, స్వామి రామానంద తీర్ధ, బూర్గుల రామకృష్ణారావు, కొండా లక్ష్మణ్ బాపూజీ పోరాటాలను స్మరించుకున్నారు. భారత్‌లో విలీనమయ్యేందుకు నిజాం లొంగకుంటే ఆపరేషన్ పోలోతో శస్త్ర చికిత్స చేసి తెలంగాణకు విముక్తి కల్పించిన మహనీయుడు సర్దార్ వల్లభాయి పటేల్ అని కొనియాడారు. ప్రజలను 50 ఏండ్లుగా వంచిస్తున్న కాంగ్రెసు పార్టీ తెలంగాణ ప్రజా వంచన దినోత్సవాన్ని నిర్వహించుకోవాలని ఎద్దేవా చేశారు. మహిళలను నగంగా బతుకమ్మ ఆడించిన, పరకాల, బైరాన్‌పల్లి, గుండ్రాంపల్లిలో వందల మందిని బలి తీసుకున్న రజాకార్ల వారసుడైన ఓవైసీని సీఎం పొగడటం వెనుక ఉన్న ఉద్దేశమేంటని ప్రశ్నించారు. జై పాలస్తీనా, జై పాకిస్తాన్ అనేటోళ్లకు వత్తాసు పలకటం కాంగ్రెస్ పరాకాష్టకు నిదర్శనమన్నారు. బీజేపీ పార్లమెంట్ బోర్డు మెంబర్, బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు మాట్లాడుతూ.. తెలంగాణ విమోచన పోరాటాలను పాఠ్యాంశాలుగా పొందుపర్చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

# జార్ఖండ్‌కు పెను ముప్పు



(మొదటి తరువాయి)

ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో జెఎంఎం నేతృత్వ కూటమి ప్రభుత్వం ఓటు బ్యాంక్ రాజకీయాల కోసం చొరబాట్లను ప్రోత్సహింస్తోందని ఆరోపించారు. చొరబాట్లతో సంతాల్ పరగణాలు, కోల్హాన్ ప్రాంతాల్లో జనాభాల స్వరూపం మారిపోయిందని మోడీ అన్నారు. ఈ ప్రాంతాల్లో గిరిజన జనాభా క్షీణించిందని మోడీ చెప్పారు. అలాగే, 'ఈ ప్రాంతాల్లో చొరబాటుదారులు పంచాయితీ వ్యవస్థను అదుపులోకి తెచ్చుకున్నారు. భూములు లాక్కొంటున్నారు. ఆడపిల్లలపై అఘాత్యాలతో సహా అరాచకాలకు పాల్పడుతున్నారు. రాష్ట్రంలో ప్రతీ పౌరుడు అభద్రతా భావంలో ఉన్నారు' అని ప్రజలను భయాందోళనలకు గురిచేలా మోడీ ప్రసంగించారు. జార?ండ్‌కు జెఎంఎం, ఆర్‌జెడి, కాంగ్రెస్ అతి పెద్ద శత్రువులని, ఈ పార్టీలు అధికార వ్యామోహం, ఓటు బ్యాంకు రాజకీయాల్లో మునిగిపోయాయని ఆరోపించారు.

**ఆరు వందే భారత్ రైళ్లు ప్రారంభం**

రాంచీలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో ఆరు వందేభారత్ రైళ్లను ప్రధానమంత్రి మోడీ వర్చుల్‌గా ప్రారంభించారు. జార?ండ్, ఒడిషా, బీహార్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలను ఇవి అనుసంధానం చేస్తాయి. టాటానగర్-పాట్నా, బ్రహ్మపుర-టాటానగర్, రూర్కెల-హౌరా, దేవ్‌గఢ్-వారణాసి, భగల్‌పూర్-హౌరా, గయ-హౌరా మార్గాల్లో ఈ రైళ్లు నడవనున్నాయి. కాగా ప్రధానమంత్రి అవాస్ యోజన -గ్రామీణ (పిఎంఎవై-జి) పథకం కింద దేశవ్యాప్తంగా ఇళ్ల నిర్మాణం కోసం రూ.32 వేల కోట్లను ప్రధాని ఆదివారం వర్చువల్‌గా విడుదల చేశారు.

# ఎన్ వి ఆర్ నేటి సామాన్యుడు డైరెక్టర్ నిమ్మరెడ్డి
# నర్మద రెడ్డికి ఘన నివాళులు అర్పించిన జర్నలిస్టులు

**-మానవత్వానికి , మంచి తనానికి పెద్దక్క**
**-చిన్న వయసులోనే అనంత లోకాలకు చేరుకున్న మాతృమూర్తి**



**తరంగాలు న్యూస్, ఆలేరు ఆర్సీ:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామానికి చెందిన ఎన్ వి ఆర్ నేటి సామాన్యుడు దిన పత్రిక చైర్మన్ నిమ్మరెడ్డి వెంకట్ రెడ్డి సతీమణి ఎన్ వి ఆర్ నేటి సామాన్యుడు దిన పత్రిక డైరెక్టర్ స్వర్గీయ నిమ్మరెడ్డి నర్మద రెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ కార్యాలయంలో నిమ్మరెడ్డి నర్మద రెడ్డి చిత్ర పటానికి జర్నలిస్టులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు . వారితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకొని బోరున విలపించారు . ఈ సందర్భంగా తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ మండల అధ్యక్షులు గడ్డం నాగరాజు మాట్లాడుతూ నిమ్మరెడ్డి నర్మద రెడ్డి ఇంత చిన్న వయసులో అకాల మరణం చెందడం చాలా బాధాకరమని అన్నారు . తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు , ఎన్ వి ఆర్ నేటి సామాన్యుడు న్యూస్ కరస్పాండెంట్ గుర్రం మల్లేష్ మాట్లాడుతూ నిమ్మరెడ్డి నర్మద రెడ్డి కుటుంబంతో నా అనుబంధం రక్త సంబంధం లాంటిది అని నిమ్మరెడ్డి నర్మద రెడ్డి అకాల మరణం అటు కుటుంబ సభ్యులకు , ఇటు ఎన్ వి ఆర్ నేటి సామాన్యుడు దిన పత్రిక కి పెద్ద దిక్కు కోల్పోయామని బరువెక్కిన హృదయంతో అన్నారు . నిజంగా వారు లేరు అన్న విషయాన్ని గుర్తుకు వస్తే నాకు తెలియకుండానే కన్నీళ్లు వస్తున్నాయని అన్నారు . వారు ఎక్కడ ఉన్న వారి ఆశీస్సులు ఎన్ వి ఆర్ నేటి సామాన్యుడు దిన పత్రికకు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు . ఎన్ వి ఆర్ నేటి సామాన్యుడు బ్యూరో చీఫ్ నజీర్ ఖాన్ మాట్లాడుతూ మంచి తనం , మానవత్వానికి నిండు రూపం నిమ్మరెడ్డి నర్మద రెడ్డి అని సంస్థలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరిని స్వంత సోదరుని లెక్క చూసుకున్న వ్యక్తికి ఇంత తొందరగా భగవంతుని దగ్గరకు చేరుకుంది అని గుర్తుకు వస్తే కండ్లల్లో నీళ్లు అగుతాలేవు అని అన్నారు . తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ మహిళా విభాగం మండల కన్వీనర్ దంతూరి సుమలత గౌడ్ మాట్లాడుతూ నిమ్మరెడ్డి నర్మద రెడ్డితో కొద్దీ రోజుల పరిచయం అయిన ఆమె మాట , మర్యాద స్వంత కుటుంబ సభ్యుల లెక్క ప్రేమ ఆప్యాయత చూపిస్తుంటే మన ఇంట్లో వ్యక్తి అయితే బాగుండు అనిపించే తీరుగా ఉండేది అని గుర్తు చేశారు . ఆమె ఆశీస్సులు పిల్లల మీద ఎప్పుడూ ఉండాలని ఇలాంటి వ్యక్తులు చాలా తక్కువగా పుడుతారని మర్యాదకి మరో పదం నర్మద రెడ్డి అని కండ్లకి నీళ్లు తీసుకున్నారు . అనంతరం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు , టవల్స్ మరియు తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ సభ్యులకు , సుశ్రుత గ్రామీణ వైద్య సోదరులకు టవల్స్ పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో టీ జే యూ మండల అధ్యక్షులు గడ్డం నాగరాజు , టీ జే యూ మండల ఉపాధ్యక్షులు షేక్ అజీజ్ , టీ జే యూ మండల కార్యదర్శి పొన్నగాని సతీష్ గౌడ్ , టీ జే యూ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి దంతూరి సుమలత గౌడ్ , టీ జే యూ జిల్లా ఉపాధ్యక్షులు , ఎన్ వి ఆర్ నేటి సామాన్యుడు న్యూస్ కరస్పాండెంట్ తెలంగాణ ఇంచార్జ్ గుర్రం మల్లేష్ , ఎన్ వి ఆర్ నేటి సామాన్యుడు తెలంగాణ బ్యూరో చీఫ్ నజీర్ ఖాన్ , ఎన్ వి ఆర్ నేటి సామాన్యుడు తుంగతుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ పోచం కన్నయ్య తదితరులు పాల్గొన్నారు

## మృతుడు నార్సింహా రెడ్డి గారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఆర్థిక సాయం



**తరంగాలు న్యూస్, ఆలేరు ఆర్సీ:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ నాయకులు పాశం నరేష్ రెడ్డి తండ్రి పాశం నర్సింహా రెడ్డి అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న స్థానిక తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ మరియు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి మృతుడు పాశం నర్సింహా రెడ్డి పార్దీవ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అనంతరం ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య స్ఫూర్తితో తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ వారి కుటుంబానికి 5000/-ల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ ఛైర్మెన్ జిల్లాల శేఖర్ రెడ్డి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం, పాక్స్ డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి , మాజీ దేవస్థాన చైర్మన్ లు మురారిశెట్టి మల్లేశం, లోడి రాములు, నాయకులు ఎద్దు వెంకటేశ్వర్లు,పినింటి మోహన్ రెడ్డి, పైళ్ల బుచ్చి రెడ్డి,బూరెడ్డి మల్లా రెడ్డి,పాశం సత్తి రెడ్డి,వెంకట్ రెడ్డి, యాస వెంకట్ రెడ్డి,పాశం అనంత రెడ్డి,ప్రభాకర్ రెడ్డి, లోడి శ్రీశైలం, రంగ శ్రీను,కోరే కనకయ్య, దొంతరబోయిన భాస్కర్, ఎలగందుల సైదులు ,కోరే మల్లేశం, రాగటి సత్యనారాయణ, కొంగరి పరుషరాం ,మొల్గూరి సత్యనారాయణ, కరుణాకర్, కల్వల నరేష్,పంజాల మధు,మల్గ గణేష్, చిత్తర్ల అనిల్, తొండల అనిల్,రాచమల్ల ప్రసాద్, లోడి మహేష్, కోరే మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## మంద తిరుపతమ్మ-బాలయ్య జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమం



**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం :** కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామంలో శ్రీ గణేష ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మంద తిరుపతమ్మ - బాలయ్యల జ్ఞాపకార్థం వారి పెద్ద కుమారులు కోడలు మంద బుచ్చి రాములు - సారమ్మ లు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయకుడికి ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మంద బుచ్చి రాములు మాట్లాడుతూ శివ పార్వతుల కుమారుడు వినాయకుడిగా ప్రతి ఏటా ఎంతో ఘనంగా వినాయక చవితి సందర్భంగా తొమ్మిది రోజులు పూజలు అందుకుంటున్న గణేశుని పూజా కార్యక్రమంలో పాల్గొనడం,అలాగే మా మాత పితృదేవతలు అయినా మంద తిరుపతమ్మ బాలయ్యల జ్ఞాపకార్థం అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించడం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి కుమారులు మంద వినయ్ కుమార్, విక్రమ్,కూతురు విజిత,మంద శ్రీనివాస్,శ్రీ గణేశ ఉత్సవ కమిటీ సభ్యులు యువత అనిల్ కుమార్, హరీష్,అఖిల్, తరుణ్,నితిన్,భరత్, విగ్నేష్,సిద్ధు మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# టిపిసిసి అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేస్తున్న బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని ఘన సన్మానం

**-సన్మానించిన పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పడిగెల ప్రదీప్**



**తరంగాలు న్యూస్,ఆలేరు ఆర్సీ:** హైదరాబాద్ గాంధీ భవన్ లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా నియమితులై ప్రమాణ స్వీకారం చేస్తున్న బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ భువనగిరి పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పడిగెల ప్రదీప్ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి అహర్నిశలు కృషి చేసిన ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్తకు పార్టీలో సరైన గుర్తింపు ఉంటుందనీ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో అవకాశాలు కల్పిస్తామని అన్నారు. ఎస్సీ ఎస్టీ బడుగు బలహీన వర్గాల మరియు మైనార్టీ వర్గాల ప్రజలను కాంగ్రెస్ పార్టీ కడుపులో పెట్టి చూసుకుంటుందని వాళ్ల సంక్షేమానికి కృషి చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలను ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 500 కే వంట గ్యాస్ సిలిండర్, ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సౌకర్యం, 10 లక్షల వరకు ఉచితంగా వైద్యం చేసుకోవడం కోసం ఆరోగ్యశ్రీ పథకాన్ని అమలు చేస్తుందని అన్నారు. రానున్న సర్పంచ్ ఎంపిటిసి జడ్పిటిసి కార్పొరేషన్ మున్సిపల్ లలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగర వెయ్యడం కోసం ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త సైనికులుగా పనిచేసి కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కృషి చేయాలని అన్నారు. భావి భారత ప్రధాని రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేసేంతవరకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పార్టీ కోసం పని చేస్తూ నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజా సమస్యలు తెలుసుకొని ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని అలాగే కాంగ్రెస్ పార్టీపై బిజెపి పార్టీ బోకస్ సోషల్ మీడియా ద్వారా చేస్తున్న ప్రచారాలను కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ద్వారా ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని బిజెపి పార్టీకి సరైన బుద్ధి చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎలిమినేటి కృష్ణారెడ్డి వడిచర్ల శరత్ యాదవ్ దాసరి మధు ప్రభాకర్ సాయి తదితరులు పాల్గొనడం జరిగింది.

## వినాయక మండపాన్ని సందర్శించిన సీఐ, కార్పొరేటర్



**కుత్బుల్లాపూర్ తరంగాలు** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం సర్కిల్ పరిదిలోని దేవేందర్ నగర్ పోచమ్మ బస్తిలో ఏకదంత యూత్ అసోసియేషన్ ఆద్వర్యంలో నెలకొల్పిన గణేశుని మండపం దగ్గర గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి, జగద్గిరిగుట్ట సీఐ క్రాంతి కుమార్ పాల్గొని వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం యూత్ వారు ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమాన్ని వారి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... విఘ్నేశ్వరుడి దయతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని వినాయక నిమజ్జనం సమయంలో తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గాజులరామారం డివిజన్ నాయకులు పిట్ల మల్లేష్, మురళి, సంధ్య, నవీన్, మహావీర్, యూత్ అసోసియేషన్ నాయకులు శేఖర్ రెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ సుగ్రీవుడు ముదిరాజ్, వెంకట్ రెడ్డి, సింహాద్రి, మల్లేశం, యూత్ సభ్యులు చౌడప్ప, అశోక్, రవి, భరత్, శంకర్, చందు, జీవన్, ఉల్లాస్ రెడ్డి, ఉదయ్ రెడ్డి, సాయి నవదీప్ ముదిరాజ్, ఫరాన్, వంశి, అనిల్ ఉపేందర్, శశాంక్ రెడ్డి, యశ్వంత్ రెడ్డి,వివిధ పత్రికల జర్నలిస్ట్ లు, బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## గోవిందమ్మ పార్థివదేహానికి మున్సిపల్ చైర్మన్ నివాళి



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు అన్నభీమోజు నాగార్జున చారి తల్లి అన్నభీమోజు గోవిందమ్మ (80) సం,రాలు, శనివారం పరమపదించారు. ఆమె మరణ వార్త తెలుసుకున్న ప్రముఖులు ఆమె నివాసానికి చేరుకుని పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ గోవిందమ్మ పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. గోవిందమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సమయం లో కుటుంబం ధైర్యంగా ఉండాలని, ఆమె ఆత్మకు శాంతి కలగాలని ఆకాంక్షిస్తున్నాను అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సాదేఖాబేగం ఖాదర్, మలగం రమేష్, ఉదయ భాస్కర్ సత్యం, బీఆర్ఎస్ పార్టీ నాయకులు రేపాల రమేష్, దుర్గారావు, టి.ఎన్.బి. ఫౌండేషన్ సభ్యులు వినయ్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మలిదశ ఉద్యమనేత జిట్టా బాలకృష్ణారెడ్డికి ఘన నివాళి



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం** తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు స్వర్గీయ జిట్టా బాలకృష్ణారెడ్డికివలిగొండ మండల పరిధిలోని వేములకొండ గ్రామానికి చెందిన సీనియర్ తెలంగాణ వాది ఆకుల వెంకన్న ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్ వద్ద ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆకుల వెంకన్న మాట్లాడుతూ తెలంగాణ వాదాన్ని దేశవ్యాప్తంగా వినిపించిన నిబద్ధత గల తెలంగాణ వాదిగా తెలంగాణ ప్రజలు జిట్టా బాలకృష్ణారెడ్డిని ఎన్నటికి మరువరని ఆయన అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ వాదాన్ని బ్రతికించడానికి తన ఆస్తులను అమ్మి ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లిన గొప్ప నాయకుడని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కెసిరెడ్డి జనార్దన్ రెడ్డి, ఎలగందుల రవీందర్,బత్తుల అచ్చయ్య,సాయిని నాగేష్, కాడిగళ్ల దేవేందర్, వల్లమల్ల నర్సింహా, మొగిలిచర్ల యాదయ్య,ఇంజమూరి ఆంజనేయులు, మంటిపల్లి రమేష్,ఎండి దస్తగిరి,ఏర్పుల గంగయ్య,ఏనుగుల కిష్టయ్య,బండ సందయ్య, మంటిపల్లి వీరయ్య,పాల్వాయి శేఖర్,గాజుల యాదగిరి, ఎండి హాజమియా, బీసు లచ్చయ్య,బత్తుల శ్రీను,బచ్చ ఎల్లయ్య,జంగం కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిని సన్మానించిన ఐఎన్టీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్



**తరంగాలు న్యూస్, ఆలేరు ఆర్సీ:** యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అండెం సంజీవ రెడ్డిని సత్కరించిన ఐఎన్టీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆలేటి అనిల్ ఐఎన్టీయూసీ యాదాద్రి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నియామకానికి సహకరించినందుకు యాదాద్రి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అండెం సంజీవరెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంజీవరెడ్డి మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా ఐఎన్టీయూసీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు .ఈ కార్యక్రమంలో ఆలేరు పట్టణ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ముదిగొండ శ్రీకాంత్ , ఓబీసీ పట్టణ అధ్యక్షులు పొరల్ల సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల చైతన్య యాత్రను విజయవంతం చేయాలి

**తరంగాలు/ నర్సంపేట ఆర్సీ :-** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నెక్కొండ మండల స్థాయి సమావేశం. ఆదివారం.నెక్కొండ లో జరిగింది. రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్.మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు పోతు జ్యోతి రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చైతన్య యాత్ర 16 వ తేదీన నర్సంపేటలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కు వచ్చును. అట్టి చైతన్య యాత్రను విజయవంతం చేయడానికి గాను నర్సంపేట డివిజన్ పరిధిలోని మండలాల నుండి తెలంగాణ ఉద్యమకారులు తరలి రావాలని నెక్కొండ మండలాధ్యక్షుడు కొత్త సంపత్ రెడ్డి . వరంగల్ జిల్లా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మహిళా విభాగం జిల్లా ఉపాధ్యక్షురాలు శాడ సరితా రెడ్డి.తెలంగాణ ఉద్యమకారుల కు పిలుపునిచ్చారు . తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు 17 వ తేదీన చేపట్టబోయే ప్రజాపాలన కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులకు గత ప్రజా పాలన కార్యక్రమంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి



స్థలం. ఉద్యమకారుల పెన్షన్. సంక్షేమ పథకాలలో ప్రాధాన్యత కల్పించాలి. తెలంగాణ ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు ఇచ్చి రాష్ట్ర బడ్జెట్ లో ప్రత్యేకంగా ఉద్యమకారులకు నిధులు కేటాయించాలి. తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి . తెలంగాణ ఉద్యమ సమయంలో నమోదు అయిన కేసులను రద్దు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనముల రేవంత్ రెడ్డి. ఈ సమావేశం సందర్భంగా విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్త సంపత్ రెడ్డి . అల్లి యాదగిరి . పద్మ . మల్లాడి వీరారెడ్డి. మురళీధర్ రెడ్డి . రజనీ కాంత్ . సాంబమూర్తి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# గణనాథుడి సేవలో చిలువేరు సమ్మి గౌడ్

**-కల్వల శ్రీ వరసిద్ధి వినాయక మండలి ఆహ్వానం మేరకు ఏకదంతుని పూజల్లో పాల్గొని ప్రత్యేక పూజలు**


**-గణనాధుని ఆశీస్సులతో పాటు భక్తమండలి తల్లుల ఆశీర్వాదం అందుకున్న చిలువేరు సమ్మి గౌడ్...**





**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం:** కేసముద్రం మండలం కల్వల గ్రామంలో శ్రీ వరసిద్ధి వినాయక భక్తమండలి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కల్వల పాత గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గత కొన్ని సంవత్సరాలుగా గణపతి నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా భక్త మండలి తల్లుల ఆహ్వానం మేరకు చిలువేరు సమ్మి గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై ఏకదంతుని నవరాత్రి ఉత్సవాలలో భాగంగా భక్తి శ్రద్ధలతో మహిళా మణులందరితో గణపతి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా చిలువేరు సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ మండలంలో, జిల్లాలో ఎక్కడా లేని విధంగా ఇంతమంది మహిళా తల్లులు గణపతి నవరాత్రి ఉత్సవాలు నిర్వహించడం దానిలో భాగంగా నాకు మీ అందరితోపాటు పూజా కార్యక్రమంలో పాల్గొని ఆ దేవుడి ఆశీస్సులను అందించడం తో పాటు, వందల మంది మాతృ సమానులైన తల్లుల అందరి ఆశీర్వాదం నాకు దక్కినందుకు సంతోషంగా ఉందని ఆనందాన్ని వ్యక్తపరిచారు. నాకు ఇంతటి అవకాశాన్ని కల్పించిన శ్రీ వరసిద్ధి వినాయక భక్తమండలి ఉత్సవ కమిటీ తల్లులందరూ వారు వారికుటుంబసభ్యులతో సహా, కల్వల గ్రామ ప్రజలందరు పాడి, పంటలతో, సుఖసంతోషాలతో అయురారొగ్యాలతో, సిరి సంపదలతో నిండు నూరేళ్లు ఆనందంగా ఉండాలని గణనాధుని కోరుకున్నట్లు సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ తెలిపారు .అదేవిధంగా మహిళా మణులందరూ మేము ఏది అడిగిన లేదు అనకుండా, మమ్మల్ని తన తల్లుల్లా భావించి మాకు అండగా నిలుస్తున్న మా కొడుకు సమ్మిగౌడ్ ఆనందంగా ఉండాలని, వారి సేవా గునానికి సంతోషం వ్యక్తపరుస్తూ ఆ గణనాధుని యొక్క కృపా కటాక్షాలు సమ్మి గౌడ్ కి వారి కుటుంబానికి నిండుగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు ఎర్రంశెట్టి అశోక్, గాజుల రవి కళ్యాణ్,కొమ్మాల రమ,కొమ్మాల దేవమ్మ,కొమ్మాల పద్మ,గంట పద్మ,కోణ పద్మ,శీలం సుజాత, అల్వాల శైలజ,చెల్ల ధనమ్మ,దొంతు వీరమ్మ,అల్వాల పద్మ,చిట్టమల్లు ఉపేంద్ర, చింతకాని హేమలత,లక్కాకుల రజిత,ముప్ప కలమ్మ,మార్గం జయమ్మ,చీకటి స్వాతి, కొలిపాక కొమరమ్మ,కందునూరి హైమ,మార్గం మౌనిక,చీకటి సరోజన,గంట విజయ,పెరటి శ్రీలత,కూన ఉమ,పెద్దార సుజాత,కొడకండ్ల హైమ,ఆరెందుల పద్మ,ఆరెంధుల శ్రీదేవి, చీకటి సరిత,గంట మంజుల,గిరగాని జయమ్మ,పెద్దారపు విజయ,చింతనూరి హేమలత,రామడుగు సుజాత, కొండేటి కళాధర్, పబ్బతి ప్రశాంత్ గౌడ్ తో పాటు గ్రామ పెద్దలు,కమిటీ సభ్యులు సకుటుంబ సమేతంగా పాల్గొని గణనాధుని ఆశీస్సులు తీసుకున్నారు.

## వినాయక నిమర్జన ఆహ్వానం



**తరంగాలు న్యూస్, ఆలేరు ఆర్సీ:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో శ్రీ రామలింగేశ్వరస్వామి దేవాలయంలో నవరాత్రులు పూర్తి చేసుకొని సోమవారం రోజు నిమర్జనం కాబోతున్న గణ నాధునికి సాయంత్రం 04:00 గంటలకు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం గణ నాధుని నిమర్జన శోభయాత్ర ప్రారంభించడం జరుగుతుంది. నీమజ్జనోత్సవానికి ఉత్సవ పోషకులు, భక్తులు, గ్రామ ప్రజలు ప్రజాప్రతినిధులు, అఖిలపక్ష నాయకులు అందరూ సకాలానికి హాజరు అయి గణ నాధుని సేవకు పాత్రులు కాగలరు అని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం కమిటీ అధ్యక్షుడి గుండెగానీ అయిలయ్య గౌడ్ కోరుకుంటున్నానని తెలిపారు.

## విశ్వబ్రాహ్మణుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం





**తరంగాలు/ నర్సంపేటఆర్సీ:-** నెక్కొండ పట్టణం హనుమాన్ బజార్ లో విశ్వబ్రాహ్మణులు నిర్వహించి నటువంటి గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని టిపిసిసి సభ్యులు సోంటిరెడ్డి రంజిత్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్,ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, బొద్రాయి ఆంజనేయ స్వామి దేవస్థానం చైర్మన్ బెజ్జంకి వెంకటేశ్వర్లు, మార్కెట్ డైరెక్టర్ బొమ్మ ర బోయిన రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కుసుమ చెన్నకేశవులు, చల్లా శ్రీపాల్ రెడ్డి,మూసిన శ్రీనివాస్, వడ్డే సూర్యనారాయణ, కొత్తకొండ గణేష్, శ్రీనివాస్ బెజ్జంకి తదితరులు పాల్గొన్నారు..

## మాల మహానాడు మండల అధ్యక్షులుగా కూచిమల్ల నాగేష్



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ!మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటుచేసిన మాలల ఐక్య సమావేశంలో వలిగొండ మండల వివిధ గ్రామాలకు చెందిన మాల మహానాడు నాయకులు,పెద్దలు, యువకుల ఆధ్వర్యంలో మండల మాల మహానాడు నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల మాల మహానాడు నూతన అధ్యక్షులుగా వెల్వర్తి గ్రామానికి చెందిన కూచిమల్ల నాగేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా పుర్మ అంజయ్య, బుంగ శేఖర్,ప్రధాన కార్యదర్శిగా కాశమల్ల శేఖర్,కోశాధికారిగా చలిచీమల కృష్ణ, సహాయ కార్యదర్శులుగా కట్ట సురేష్,వలవల బిక్షపతి,సాంస్కృతిక కార్యదర్శిగా కూచిమల్ల కుమార్,క్రీడల కార్యదర్శిగా వీసం కృష్ణ, కట్ట యాదగిరి లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు కూచిమల్ల నాగేష్ మాట్లాడుతూ మాలల ఐక్యత కోసం మాలల అభివృద్ధి కోసం అంబేద్కర్ ఆశయాల సాధన కోసం ఎల్లవేళలా అందుబాటులో ఉండి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో రాపోలు పవన్ కుమార్,నీలం నరేందర్,కూచిమల్ల సుధాకర్,సలబద్రి మహేందర్,సంగిశెట్టి రమేష్,సంగిశెట్టి విజయ్ కుమార్, వలమల రత్నయ్య, సంగిశెట్టి సుందరయ్య, జక్క స్వామి, కూచిమల్ల రాము, జక్క శ్రావణ్, మాడుగుల నరసింహ, నీలం నరేష్,కట్ట దానయ్య,చలిచీమల నరసింహ,చలిచీమల లక్ష్మయ్య, కుల పెద్దలు,యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం



**తరంగాలు న్యూస్ ఆలేరు ఆర్సీ:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా ఉపాధ్యక్షులు పన్నాల శేఖర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ప్రతి బూత్ అధ్యక్షుడు 200 సభ్యత్వాలు చేయాలని ఆత్మకూరు(ఎం)మండలంలో కనీసం 8000 సభ్యత్వాలు చేసి రాబోవు గ్రామపంచాయతీ ఎలక్షన్లో అందరూ పోటీ చేసే విధంగా తయారు కావాలని కోరినారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు రాష్ట్ర నాయకులు బొట్టు కృష్ణ జిల్లా స్పోక్స్ పర్సన్ బొబ్బల ఇంద్రారెడ్డి జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి బండారి సత్యనారాయణ మండల సభ్యత్వ ప్రముఖ మేడి సాగర్ మండల కార్యదర్శి బబ్బూరి శివలింగం మండల ఉపాధ్యక్షులు బూడిది నరసింహ బూతు అధ్యక్షులు లోడి వెంకటయ్య రాగటి మచ్చ గిరి శెట్టిపల్లి కుమార్ కృష్ణారెడ్డి ఆకుల సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరిపల్లిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



**తరంగాలు న్యూస్, ఆలేరు ఆర్సీ:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం యాదగిరిపల్లిలో పలు ఆలయాల్లో, వినాయకుడి మండపాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అండేం సంజీవరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల, పట్టణ నాయకులు,యదగిరిపల్లి ప్రజలు ఉన్నారు.

# యాదాద్రి జిల్లా వాసికి కరీంనగర్ జిల్లాలో ఘన సత్కారం

**-డా.కస్తూరి లక్ష్మీనారాయణకు దక్కిన గౌరవం**
**ఐతరేయ ప్రశ్నోపనిషత్తులు గ్రంథం అంకితం**



**తరంగాలు న్యూస్, ఆలేరు ఆర్సీ:**
మానవసేవే మాదవసేగా భావిస్తూ నిత్యం పలు సేవా కార్యక్రమాలు చేస్తున్న డాక్టర్. కస్తూరి లక్ష్మీనారాయణ అందరికీ ఆదర్శం అన్నారు. ప్రముఖ కవి, ఉస్మానియా యూనివర్సిటీ తెలుగుశాఖ పూర్వాధ్యక్షులు ఆచార్య మసన చెన్నప్ప. కరీంనగర్ జిల్లా, వీణవంక మండలం, ఎలబాక గ్రామంలో జరిగిన ఆధ్యాత్మిక సభలో ప్రముఖ కవి జక్కని వెంకటరాజం ముత్యాల సరాలలో అనువదించి రచించిన ఐతరేయ ప్రశ్నోపనిషత్తులు గ్రంధావిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ గ్రంథాన్ని యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన సంఘ సేవకులు, కవి, రచయిత డాక్టర్. కస్తూరి లక్ష్మీనారాయణ-హేమలత దంపతులకు అంకితం చేశారు. సమాజ సేవలో ముందుండే వారకి ఇలాంటి అరుదైన గౌరవం దక్కుతుందని నిర్వాహకులు తెలిపారు. గ్రంథ స్వీకర్త డాక్టర్ కస్తూరి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రస్తుత సమాజానికి ఉపనిషత్తులతో ఎంతో ఉపయోగం ఉందని ఇలాంటి కార్యక్రమాల ద్వారా ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. ఐతరేయ ప్రశ్నోపనిషత్తుల గ్రంథాన్ని అంకితం చేయడంపట్ల లక్ష్మీనారాయణ సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథావిష్కర్త సత్యానంద స్వామి, జాతీయ, అంతర్జాతీయ రచయిత డాక్టర్ చిటికెన కిరణ్ కుమార్, సాహితీవేత్త వేమనకృష్ణ, ప్రముఖ కవులు, రచయితలు పాల్గొని ప్రసంగించారు.

## జిట్టా దశదినకర్మకు హాజరైన బండ్రు శోభరాణి భాస్కర్



**తరంగాలు న్యూస్, ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి శ్రీ సాయి కన్వెన్షన్ లో ఏర్పాటుచేసిన తెలంగాణ ఉద్యమ నేత ప్రశ్నించే గొంతుక తెలంగాణ మొట్టమొదట ఫ్లోరైడ్ రహిత నీటి పరిచయం చేసిన గొప్ప సుజలదాత స్వర్గీయ జిట్టా బాలకృష్ణ రెడ్డి దశదినకర్మ కార్యక్రమానికి హాజరైన తెలంగాణ మహిళ సహకార అభివృద్ధి సంస్థ చైర్పర్సన్ బండ్రు శోభారాణి భాస్కర్.

## నూతన ఎస్సై డి నాగరాజుని మర్యాదపూర్వం కలిసిన బిజెపి నాయకులు



**తరంగాలు న్యూస్, ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండల నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన దొమ్మేటిక నాగరాజుని మర్యాద పూర్వకంగా కలిసిన బీజేపీ జిల్లా మండల నాయకులు జిల్లా కోశాధికారి గుజ్జ సోమనర్సయ్య, పట్టణ అధ్యక్షులు సోమయ్య, ఏనుగు జితేందర్ రెడ్డి, గౌరి శ్రీనివాస్,మండల్ ఉపాధ్యక్షుడు గుదే మధుసూదన్ యాదవ్,ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు కొంపెల్లి గణేష్, పాలడుగు గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు గునగంటి అలెందర్, బూత్ అధ్యక్షులు ముక్కామల మత్స్యగిరి,కందికట్ల అజయ్ ,శ్యామల నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

## జిట్టా బాలకృష్ణా రెడ్డి దశదినకర్మకు హాజరై ఘననివాళులు అర్పించిన బిఆర్ఎస్ నాయకులు



**తరంగాలు న్యూస్, ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరిలోని సాయి కన్వెన్షన్ లో తెలంగాణ ఉద్యమ నాయకులు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు స్వర్గీయ జిట్టా బాలక్రిష్ణా రెడ్డి దశదిన కర్మకి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీమంత్రి కేటీఆర్తో కలిసి హజరైన మాజీమంత్రి గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి, మాజీ ప్రభుత్వ విప్ ఆలేరు తాజామాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, పైళ్ళ శేఖర్ రెడ్డి, బూడిద బిక్షమయ్యగౌడ్, లింగయ్య, కిషోర్ కుమార్, భాస్కర్ రావు, తదితరులతో కలిసి జిట్టా కుటుంబ సభ్యులను పరామర్శించి వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించినారు.

## పిసిసి అధ్యక్షుడి ప్రమాణ స్వీకారం పదవి బాధ్యతలు చేపట్టిన మహేష్ కుమార్ గౌడ్

**-హాజరైన ఆత్మకూరు(ఎం)మండల కాంగ్రెసు నాయకులు**



**తరంగాలు న్యూస్, ఆలేరు ఆర్సీ:**
గాంధీభవన్లో మహేష్ కుమార్ గౌడ్ పిసిసి అధ్యక్షుడుగా నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలన్న ఆదేశాల ప్రకారం ఆత్మకూరు(ఎం)మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి సూచన మేరకు కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఉపాధ్యక్షుడు పచ్చిమట్ల మాధర్ గౌడ్ ఆత్మకూరు(ఎం)మండల ఓబీసీ అధ్యక్షుడు బత్తిని ఉప్పలయ్య గౌడ్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం మండల అధ్యక్షుడు ఎద్దు వెంకటేశ్వర్లు యూత్ కాంగ్రెస్ నాయకులు అనిల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ సేవా సమితి ఆధ్వర్యంలో ఇంజనీర్స్ డే వేడుకలు





**పినపాక/తరంగాలు**
ప్రతి దేశానికి దేశాభివృద్ధిలో ఇంజనీర్లు ప్రముఖ పాత్ర పోషిస్తారని సామాజిక కార్యకర్త కర్నె రవి అన్నారు. ప్రముఖ ఇంజనీరు భారతరత్న డాక్టర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జన్మదిన సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలోని మౌనిక రెస్టారెంట్ లో మాల కమ్యూనిటీ ఇంజనీర్లను ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మణుగూరు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ దొడ్డి , మణుగూరు ఐటిఐ కళాశాల లెక్చర్ మాయా శ్రీనివాస్ , ప్రభుత్వ ఉపాద్యాయులు వెర్పుల రవి , మణుగూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చర్, బూర్గుల సురేష్, పెరుమాళ కృష్ణ, బూర్గుల స్వరూప రాణి, పత్రిక రిపోర్ట్ పిండిగా వెంకట్,దామళ్ళ వెంకన్నా,టిబిజికెస్ మణుగూరు వైస్ ప్రెసిడెంట్ నాగేళ్ళీ సాయి వెంకట్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సివిల్, మెకానికల్ ఇంజనీర్లు అనే తేడా లేకుండా మౌలిక సదుపాయాల కల్పనకు అందరు పాల్పడుతున్నారని తెలిపారు. మనం ఈరోజుల్లో ఉపయోగించుకునే టీవీలు, కంప్యూటర్లు, స్మార్ట్ ఫోన్లు ఇంజనీర్ల సృష్టి అని తెలిపారు. మనం అభివృద్ధి పదంలో నడవడానికి ఇంజనీర్ల పాత్ర ఉంటుందన్నారు. అలాంటి ఇంజనీర్లలో ప్రముఖులు భారతరత్న డాక్టర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య సేవలు మరువలేమని తెలిపారు. భారతదేశానికి తన ఇంజనీరింగ్ ప్రతిభతో ఎన్నో ఆనకట్టలు నిర్మించారని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో బిటిపిఎస్ ఉద్యోగస్తులు, ప్రముఖ పత్రికా విలేకరులు, మొదలైన వారు పాల్గొన్నారు.

## గణేష్ నగర్ వినాయకుడి పూజలో పాల్గొన్న ఎస్సై రజనీకర్



**తరంగాలు న్యూస్, ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు ఒకటవ వార్డు గణేష్ నగర్ లో గణేష్ నగర్ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో జరిగే నవరాత్రి ఉత్సవాల సందర్భంగా వినాయకుని పూజలో పాల్గొన్న ఆలేరు ఎస్సై రజనీకర్ మరియు ఒకటవ వార్డ్ కౌన్సిలర్ చింతలఫణి సునీత శ్రీనివాస్ రెడ్డి అలాగే పూజ తరువాత అన్నదాన కార్యక్రమములో కూడా పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్రమంలో దోనకొండ కృష్ణ, చెరుకు రాకేష్, భోగం రమేష్, టి రవి,బి కృష్ణ, డి శివ సాయి, ఎండీ బాబా,జి తరుణ్, కే బన్నీ, నీలం మోహన్, ఎన్ మధు తదితరులు పాల్గొన్నారు.

## 4,16000 లకు లడ్డు దక్కించుకున్న సి. స్వేర్ హరి ప్రసాద్



**కుత్బుల్లాపూర్ తరంగాలు**
నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నిజాంపేట్ టెంపుల్ బస్ స్టాప్ వద్ద అచటెస్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొలువుదీరిన గణనాథుడు తొమ్మిది రోజులు ప్రత్యేక పూజలు అందుకున్న అనంతరం, అచటెస్ యూత్ అసోసియేషన్ సభ్యులు గణపతి లడ్డు వేలం పాటలో స్థానికులు సి. స్వేర్ హరి ప్రసాద్ రూ :4,16,000/-కు సంయుక్తంగా వేలంపాటలో లడ్డూను దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, సీనియర్ నాయకులు కోలన్ సునీల్ రెడ్డి, ఆవుల జగన్ యాదవ్, అచటెస్ యూత్ అసోసియేషన్ సభ్యులు, ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నరైల్వే ఉద్యోగి





**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం**
ఆర్థిక ఇబ్బందులు మరియు అనారోగ్య నిమిత్తం జీవితం పై విరక్తి చెంది రైల్వే ఉద్యోగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన కేసముద్రం మండలంలోని ఇంటికన్న గ్రామంలో చోటుచేసుకుంది. కేసముద్రం ఎస్ ఐ మురళీధర్ రాజ్ తెలిపిన వివరాల ప్రకారం కేసముద్రం మండలం ఇంటికన్నె గ్రామానికి చెందిన భారత రైల్వే సంస్థలో ఉద్యోగం చేస్తున్న కడబోయిన విజయ్ కుమార్(35) భార్య మణెమ్మ ఇద్దరు కుమార్తెలు ఉన్నారు గత కొంత కాలంగా గుండె జబ్బుతో బాధపడుతూ,ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతున్నాడు.ఈ క్రమంలో జీవితం పై విరక్తి చెంది తేదీ.12.09.2024 గురువారం రోజున పురుగుల మందు త్రాగగా మహబూబాబాద్ లోని ధరణి హాస్పిటల్ లో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందినట్లు ఎస్సై మురళీధర్ రాజ్ తెలిపారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలలో భాగంగా నేడు మహనీయుల విగ్రహాలకు ఘననివాళులు

**తరంగాలు న్యూస్, ఆలేరు ఆర్సీ:**
తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు సెప్టెంబర్ 11 నుండి 17 వరకు జరిగే వీలీనా వారోత్సవాల సందర్భంగా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో నేడు( అనగా 16వ తారీకు)ఉదయం 10-00 గంటలకు కామ్రేడ్ బొమ్మగాని ధర్మ బిక్షం, చాకలి ఐలమ్మ, కామ్రేడ్ గుర్రం యాదగిరి రెడ్డిల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించడం జరుగుతుంది అని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆత్మకూరు(ఎం)సిపిఐ మండల సమితి పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

# కుల జనగణన చేపట్టి బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేయాలి

**-ఐక్య ఉద్యమాలతోనే బి.సి హక్కుల సాధన**




**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**

ముస్లిం మైనారిటీల తెలంగాణ ఉద్యమకారులు ఆధ్వర్యంలో కామారెడ్డి డిక్లరేషన్ అమలుకు మద్దతు బి.సి హక్కుల సాధన కోసం, కామారెడ్డి డిక్లరేషన్ అమలు, సమగ్ర కుల జనగణన, స్థానిక సంస్థల్లో బి.సి లకు 42 శాతం వాటా సాధన కోసం కులాలకు మతాలకు అతీతంగా బి.సి హక్కుల కోసం ఐక్య ఉద్యమాలు చేయాలని,తెలంగాణ ఉద్యమకారుల వేదిక చైర్మన్ ప్రో కూరపాటి వెంకట్ నారాయణ పిలుపునిచ్చారు. ముస్లిం మైనారిటీల తెలంగాణ ఉద్యమకారులు ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా కేంద్రం ముస్లిం మైనారిటీ కమ్యూనిటీ హాల్ లో ఆంజాద్ బెగ్ అధ్యక్షతన కామారెడ్డి డిక్లరేషన్ అమలు,సమగ్ర కుల జనగణన, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ సాధన కోసం శుక్రవారం ఏర్పాటు చేసిన మైనారిటీల మద్దతు బీసీలకు అని సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఉద్యమాలతోనే బి.సి హక్కుల సాధన ఉద్యమం చేయాలని అన్నారు. తెలంగాణ సాధించిన విధంగా బీసీ రిజర్వేషన్లు సాధించుకోవాలి,హై కోర్టు ఆదేశాలను ఆచరిస్తూ,చట్టాలలో ఇబ్బందులు లేకుండా, 50శాతం సీలింగ్ ను తొలగించాలని, తమిళనాడు, బీహార్,కేరళ, కర్ణాటక లో అధ్యయనం చేసి అక్కడ అమలు చేసిన విధానాలే ఇక్కడ చేయాలని,నిష్పక్షపాతంగా బీసీ కమిషన్ పనిచేసే విధంగా ప్రభుత్వం వారికి స్వేచ్ఛనివ్వాలని తద్వారా బీసీల హక్కులను ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి సకల కులాలకు కుల గణన ద్వారా న్యాయం జరుగుతుందని సభా వేదిక మీద ఉన్నటువంటి నాయకులు ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగింది.ముస్లింలు కలిసి వచ్చిన విధంగానే ఎస్సీలు ఎస్టీలు కూడా బీసీలకు మద్దతుగా కలిసి వచ్చి బీసీలకు రావాల్సినటువంటి రాజ్యాంగపరమైన హక్కులను సాధించే పోరాటంలో కలిసి వస్తే ఖచ్చితంగా రేపటి రోజున బీసీలకు 50 శాతం పైన వాటా,హక్కులు దక్కుతాయని అన్నారు.స్థానిక సంస్థల్లో బీసీల కల్పించే వాటా కాంగ్రెస్ ప్రభుత్వం మనసా వాచా చేయాలని దాంట్లో ఎలాంటి మెలికలు పెట్టకుండా రాజ్యాంగం చట్టపరమైన ఇబ్బందులు కలగకుండా చూడాలని సభ తిర్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడిన శాంతి సంఘం అధ్యక్షులు అనిక్ సిద్ధిక్,ఆలిండియా ఓబీసీ జాక్ చైర్మన్ సాయిని నరేందర్, తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్ష వేదిక రాష్ట్ర కోఆర్డినేటర్ గోధుమల కుమారస్వామి, సోమ రామ్మూర్తి, కొండ్రం నర్సింగరావు,సోముడి శ్రీనివాస్,తెలంగాణ జిల్లాల ఊరే యోజన సంఘం రాష్ట్ర కన్వీనర్ తాడిశెట్టి క్రాంతికుమార్, బీసీ రైటర్స్ విన్ వ్యవస్థాపన అధ్యక్షుడు డా చింతల ప్రవీణ్, వీరస్వామి, నరోత్తమ సూరి,దుర్గా దాస్, ఆనంద్, అంకుషావలి,దేవేందర్ రెడ్డి, ఐతం నగేష్,మహమ్మద్ ఫైజ్ ఉద్దీన్, అబ్దుల్ రషీద్,మహమ్మద్ మజాఇమ్రాన, ఎండి. మోసిన్, ఎండి ఇమ్రాన్, రాజి,రజినీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## గణపతి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

**-అటవీశాఖ, విద్యుత్ శాఖ**



**పినపాక/తరంగాలు**

పినపాక మండలం లోని గాండ్ల బయ్యారం లో గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నవరాత్రుల వేడుకల్లో ఏడూళ్ళ బయ్యారం విద్యుత్ శాఖ అధికారి ఏ.ఈ కావ్య, లైన్మెన్ చారి, అటవీ శాఖ అధికారులు సాంబయ్య, శశిరేఖ, అశోక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ ముఖ్య అతిథిగా హాజరైన అటవీ శాఖ, విద్యుత్ శాఖ అధికారులకు ఘన స్వాగతం పలికారు. గత పదిహేను ఏళ్లుగా గాండ్ల బయ్యారం లో గణపతి ఉత్సవాలు జరుపుతున్నామని గణపతి ఉత్సవ కమిటీ వివరించారు. విద్యుత్ శాఖ, అటవీ శాఖ అధికారులు, అనంతరం మహాగణపతి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతి ఒక్కరి జీవితంలో విఘ్నాలు తొలగి వెలుగులు నిండాలని, ప్రకృతి కరుణించి విపత్తులు రాకుండా, పాడిపంటలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని కోరారు. మహాగణపతి ఆశీస్సులు ప్రజలఅందరిపై ఉండాలని కోరారు. అనంతరం గాండ్ల బయ్యారం గణపతి ఉత్సవ కమిటీ నిర్వహించిన అన్నదాన కార్యక్రమం లో అన్నదాన కార్యక్రమానికి సుమారు 500 మందికి పైగా హాజరై, అన్న ప్రసాదాన్ని స్వీకరించినట్లు ఉత్సవ కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గడ్డం ఉదయ భాస్కర్, ఎన్నంపల్లి రవి, పోతునూరు సంతోష్, పాపాల వీరబాబు, సనప భరత్, గడ్డం పవన్, నాంపల్లి సాధన్, మామిళ్ళ సాయి, శివారపు విజయ్, ధవులూరి భాస్కర్ కట్ల సందీప్, గడ్డం జగదీష్, పాపాల రాంబాబు తదితర సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రజల ఐకమత్యానికి నిదర్శనం గణపతి ఉత్సవాలు

**-జిల్లా అపార్ట్మెంట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రెంటాల కేశవరెడ్డి**



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**

జిల్లా అపార్ట్మెంట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఠాకూర్ అపార్ట్మెంట్, హరిహర అపార్ట్మెంట్, సంస్కృత అపార్ట్మెంట్ వాసుల ఆహ్వానం మేరకు పూజాకార్యక్రమంలో పాల్గొని ఎవరైతే మట్టి వినాయకుల తో పాటు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించిన అపార్ట్మెంట్ వారికి జిల్లా అపార్ట్మెంట్ ఆధ్వర్యంలో మెమెంటో తో పాటు అధ్యక్ష కార్యదర్శులకు శాలువాతో సన్మానం చేశారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రెంటాల కేశవరెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం,బావితరాల భవిషత్తును దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరు మట్టి వినాయకులను పెట్టాలని కోరారు.ఇప్పుడు వచ్చే అతి వృష్టి,అనావృష్టి కి కారణం పర్యావరణాన్ని పరిరక్షించకపోవడమే అని తెలియచేసారు. వినాయక చవితి,భారతీయుల అతిముఖ్య పండుగలలో ఇది ఒక పండగ అని పార్వతి, పరమేశ్వరుల కుమారుడైన వినాయకుని పుట్టినరోజునే వినాయక చవితిగా జరుపుకుంటారు. భాద్రపదమాసం శుక్ల చతుర్థి మధ్యాహ్న శుభ సమయంలో హస్త నక్షత్రం రోజున చవితి ఉత్సవాలు ప్రారంభం అవుతాయి అని ఈ వేడుకలు మతపరమైన వ్యక్తీకరణకు వేదికలుగా మాత్రమే కాకుండా విభిన్న వర్గాల మధ్య ఐక్యతా భావాన్ని పెంపొందింస్థాయి అని తెలిపారు. మతపరమైన వేడుకలతో పాటు, దేశం యొక్క సమృద్ధిగా ఉన్న కళాత్మక వారసత్వాన్ని గుర్తించే అనేక సాంస్కృతిక పండుగలను ప్రజలు జరుపుకోవాలని కోరారు ఈ కార్యక్రమం లో హరి హర అపార్ట్మెంట్ అధ్యక్షులు సి హెచ్ సంజీవరెడ్డి కి,ప్రధాన కార్యదర్శి కుమారస్వామి లకు సన్మానం చేశారు.ఈ సందర్భంగా కూచిపూడి నృత్య కళాకారిని సముద్రాల విజయ్ కుమార్ కుమార్తె బేబీ నిద్యాన 3 వ తరగతి పాపకి సన్మాన తో పాటు జ్ఞాపికను అందచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రెంటాల కేశవరెడ్డి తో పాఖర్,వైస్ ప్రెసిడెంట్ పెంతల అశోక్ రెడ్డి,జాయింట్ సెక్రటరీ గుండ్ల శ్రీనివాస్,రాజకుమార్ ఆర్గనైజిన్గ సెక్రటరీ చిదర అంజనీ దేవి,అపార్ట్మెంట్ సభ్యులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి



**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం:**

తెలంగాణ మలిదశ ఉద్యమకారులు ఆదివారం మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఆత్మీయ సమావేశం నిర్వహించుకోవడం జరిగింది. ఈ సమావేశంలో ఉద్యమకారులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన ప్రకారం తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులందరినీ ప్రభుత్వం తరఫున గుర్తించి సత్కరించాలన్నారు.ప్రభుత్వం ద్వారా గుర్తించిన ఉద్యమకారులకు మండల కేంద్రంలో 250 చదరపు గజాల నివాస స్థలము కేటాయించి, డబుల్ బెడ్ రూమ్ మంజూరు చేయాలని,నెలకు 25 వేల రూపాయలు పింఛన్ అందించాలన్నారు.అర్హత గల ఉద్యమకారులకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని కోరారు.ఈ సమావేశంలో ఉద్యమకారులు చాగంటి కిషన్,గుగులోతు దస్రు నాయక్,భట్టు శ్రీను,పింగిలి శ్రీనివాస్,షేక్ ఖాదర్,దండు శ్రీను,చిట్యాల వీరన్న,జనిగెల పరమేశ్వర్,కొలిపాక వెంకన్న,మంద భాస్కర్,వేం నర్సింహా రెడ్డి,బాల్ మోహన్,సోమారపు వెంకటయ్య,వంగాల అశోక్,జనిగెల కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న న్యూస్ రిపోర్టర్ ఎల్పుకొండ రమేష్

**-మల్సూర్ కుటుంబానికి 25 కిలోల రైస్ బ్యాగ్ & నిత్యవసర వస్తువులు సహాయం చేసిన రమేష్**



**తరంగాలు/ తొర్రూర్**

మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మండలంలోని చీకటాయపాలెం గ్రామానికి చెందిన మంగళపల్లి మల్సూర్ (తండ్రి) బిక్షం కుటుంబాన్ని పరామర్శించిన న్యూస్ రిపోర్టర్ ఎల్పుకొండ రమేష్... వారు నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తులు, బ్రతుకుతెరువుకై హైదరాబాద్ పట్టణానికి వెళ్లి పని చేసుకుంటూ ఉండేవాడు అతనికి ఒక చిన్న పాప ఉంది...25 రోజుల క్రితం వారికి సంబంధించిన వ్యక్తి చనిపోవడం వలన వారి అంత్యక్రియలలో పాల్గొనడం కోసం వస్తుండగా మార్గ మధ్యలో ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ జరిగి తన కుడి కాలు మూడుచోట్ల విరిగి మోకాలు చిప్ప లేచిపోవడం జరిగింది అంతేకాకుండా కాలు యొక్క బొటనవేలు బాగా నలిగిపోవడం వలన వేలుని తొలగించడం జరిగింది అని వారి కుటుంబ సభ్యులు చెప్పుకొచ్చారు...పనిచేసే వ్యక్తి కి ఇలా ప్రమాదం జరిగిందని దిక్కుతోచని స్థితిలో ఉన్నామని వారి కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు... వారి కుటుంబానికి నా వంతు సహాయంగా 25 కేజీల రైస్ బ్యాగ్ తో పాటుగా కొన్ని రోజులకు సరిపడా నిత్యవసర సరుకులను అందజేయడం జరిగింది... రమేష్ మాట్లాడుతూ వారి కుటుంబం చాలా కష్టాలలో ఉంది అని సహాయం చేసేవారు ముందుకు రావాలని ప్రజా ప్రతినిధులు స్థానిక ఎమ్మెల్యే గారు వారి కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు..

## ఏఎస్ఐ గా పదోన్నతి పొందిన హెడ్ కానిస్టేబుల్ యాదగిరి



**తరంగాలు/ సంగెం**

సంగెం మండలంలోని పోలీస్ స్టేషలో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ సిహెచ్ యాదగిరి కి ఏఎస్ఐ గా ప్రమోషన్ కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద ఏఎస్ఐ గా పదోన్నతి పొందిన యాదగిరికి పోలీస్ స్టేషన్ సిబ్బంది సన్మానం చేసి అభినందించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ఎస్ఐ నరేష్ మాట్లాడుతూ పదోన్నతి తో ఉద్యోగం పట్ల మరింత బాధ్యత పెరుగుతుందని తెలియజేశారు. అదేవిధంగా మంచి క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ సర్వీసులో మరిన్ని పదోన్నతులు పొందాలని కోరారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ గా పదోన్నతి పొందిన యాదగిరి మాట్లాడుతూ విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించకుండా ఉన్నతాధికారుల ఆదేశానుసారంగా విధులు నిర్వహిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సీతారాం , హెడ్ కానిస్టేబుల్స్ కాసిం, చంద్రావు,పోలీస్ స్టేషన్ సిబ్బంది కుమారస్వామి, శంకర్, సురేష్, కిషోర్, కుమారస్వామి, మురళి, తదితరులు పాల్గొన్నారు.

## వినాయక అన్నప్రసాధ వితరణ లో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



**తరంగాలు న్యూస్, ఆలేరు ఆర్సీ:**

ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీ గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా వెల్మజాల గ్రామ పంచాయతీ వినాయకుని వద్ద ప్రత్యేక పూజలు చేసి అనంతరం వాటర్ ప్లాంట్ ను ప్రారంభించడం జరిగింది. తరువాత ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేశుని వద్ద అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్న ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య. ఈ కార్యక్రమంలో మోరిగాల ఉపేందర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సేవే తన ఊపిరిగా బతుకుతూ వాళ్ల నానమ్మ తాత మోరిగాల లక్ష్మీ సాయిమల్లు జ్ఞాపకార్థం వెల్మజాలలోని చాలా సేవా కార్యక్రమాలు చేయడం జరిగింది. అందులో భాగంగా కోలాట బృందానికి చీరలు, యూత్ కు క్రికెట్ డ్రెస్సులు బీర్ల ఐలయ్య ఎమ్మెల్యేచే ఇప్పియడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి , ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇరసరపు యాదగిరి , గుండాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలూరు రామ్ రెడ్డి , మాజీ ఎంపీపీ రామకృష్ణారెడ్డి , సింగిల్ విండో చైర్మన్ లింగాల బిక్షం , మండల పార్టీ నాయకులు వివిధ గ్రామాల అధ్యక్షులు ముఖ్యంగా వెల్మజాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు పార్టీలకతీతంగా హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సీతారాం ఏచూరి మరణం దేశానికి తీరని నష్టం



**తరంగాలు ప్రతినిధి/చెన్నూర్**

భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఐ (ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి కాదు,యావత్ దేశ రాజకీయాలకు తీరని లోటు అని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పైళ్ల ఆశయ్య అన్నారు.ఆదివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని చార్వాక ట్రస్ట్ హాల్లో సీతారాం ఏచూరి సంతాప సభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి విద్యార్థి ఉద్యమంలో తనదైన శైలిలో జేఎన్యు విశ్వవిద్యాలయంలో మూడుసార్లు అధ్యక్షులుగా గెలుపొందారు. వైస్ ఛాన్సర్ గా ఉన్న ఇందిరాగాంధీ రాజీనామా చేయాలని తన ఇంటికి విద్యార్థులతో కలిసి ర్యాలీగా వెల్లి ఐరన్ లేడీగా పేరు ఉన్న ఇందిరాగాంధీని తమ ముందే రాజీనామా చేయాలని డిమాండ్ చేసిన నాయకులు సీతారాం ఏచూరి అన్నారు. యూపీఏ వన్ మొదటి ప్రభుత్వంలో కామన్ మినిమం ప్రోగ్రాం రూపొందించడంలో కీలకపాత్ర వహించారని అన్నారు. విదేశీ కమ్యూనిస్టులతో అభినవ సంబంధాలు కొనసాగించాలని పార్లమెంటు సభ్యుడుగా పది సంవత్సరాలు సేవలందించాలని తెలిపారు. సిద్ధాంత విభేదాలు మరిచి పార్టీలకు అతీతంగా అన్ని పార్టీలతో ప్రశంసలు అందుకున్నారు. బ్రతికుండగానే దేశానికి సేవ సేవ చేయడం కాదు మరణించిన కూడా తన బాడీని మెడికల్ కళాశాలకు అప్పగించి అందరికీ ఆదర్శంగా నిలిచిన గొప్ప కమ్యూనిస్టు ఆదర్శ నాయకుడు సీతారాం ఏచూరి అని వారు అన్నారు. జోహార్ కామ్రేడ్ సీతారాం ఏచూరి ఆశయాలను సాధిస్తాం. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సంఖ్య రవి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి ప్రకాష్, సిపిఎం పార్టీ నాయకులు ప్రేమ్ కుమార్, మహేష్, మోహన్, నరసింహారావు, హనుమంత రెడ్డి, గంగాధర, చారి కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# గణపతి మండపం వద్ద అన్నప్రసాదం

-అన్నప్రసాద దాత...బండపెల్లి లక్ష్మి & సాయిమల్లు,



**తరంగాలు/తొర్రూరు...**



రాయపర్తి మండలం ఊకల్ గ్రామంలో వాటర్ ప్లాంట్ దగ్గర ఉన్న వినాయకుని మండపం వద్ద అన్నప్రసాద దాత బండపేల్లి లక్ష్మి & సాయిమల్లు సహకారంతో అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఉదయం, సాయంత్రం విఘ్నేశ్వర స్వామిని భక్తి శ్రద్ధలతో పూజించి,నైవేద్యం సమర్పించి పాడిపంటలు చల్లగా ఉండాలని, గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు మండపం నిర్వాహకులు తెలిపారు. గ్రామ ప్రజలందరూ పాల్గొని అన్నప్రసాదం స్వీకరించారు. సహకరించిన ప్రతి ఒక్కరికీ మండపం నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పసుల గజస్వామి, రామగిరి గౌతమ్, పసుల రాజకుమార్, పసుల రాము,రామగిరి సాంబరాజు, పొలస రామ్,రామగిరి శ్రీకాంత్, బండపేల్లి జయంత్, బండపేల్లి శివకుమార్, రెడ్డబోయిన రాకేష్, నర్ర గణేష్, పసుల మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ విగ్నేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహా అన్న ప్రసాద వితరణ



**తరంగాలు/ వరంగల్ టౌన్ :**

శివనగర్ 35 డివిజన్ లో నాలుగు జెండాల దగ్గర అనుమాల నగేష్ ఆధ్వర్యంలో శ్రీ విగ్నేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం రోజు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన మాజీ కార్పొరేటర్ దిడ్డి నాగరాజు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అనుమాల రాహుల్, బరుపటి భరత్, గణేష్, విష్ణువర్ధన్, సాయి విష్ణు సాయి వినీత్ రఘునాథ్ సాయి, అరుణ్, రమేష్, శ్రీరామ్ రోహిత్, నితిన్, లక్కీ, శివ, పాల్గొనడం జరిగింది.

# సెప్టెంబర్ 17 తెలంగాణ ప్రజలకు విలీనమా విమోచనమా విద్రోహ దినమా ?

-ఆపరేషన్ పోలో అమరవీరులకు తెలంగాణ సాయుధ పోరాట అమరవీరులకు జోహార్లతో

-భారత ప్రభుత్వానికి లొంగిపోయిన నిజాం రాజు తద్వారా విలీనం

-నిజాం ప్రభువుకు,రజాకారులకు వ్యతిరేకంగా జరిగిన సాయుధ పోరాటం వలన ఈ ప్రాంతం విలీనం అయినది,ప్రజలకు విమోచనం జరిగింది

-భారత ప్రభుత్వం ఆపరేషన్ పోలో తో తెలంగాణ ప్రజల మానప్రాణాలను తీయడం విద్రోహం

-ఈనాటి కాంగ్రెస్ ప్రభుత్వం సెప్టెంబర్ 17న ప్రజా పాలన దినోత్సవంగా ప్రకటించడం జరిగింది



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**

భారతదేశమంతా కూడా బ్రిటిష్ పాలనలో ఉన్నప్పుడు తెలంగాణ ప్రాంతం నిజాం రాజు చేతిలో బందీగా ఉంది.భారతదేశమంతా స్వతంత్ర పోరాటం చేస్తుంటే తెలంగాణ ప్రాంతంలో ప్రజలు తెలంగాణ సాయుధ పోరాటం ఎంచుకొని నిజాం ప్రభువుకు మరియు రజాకార్లకు వ్యతిరేకంగా తీవ్రమైన ప్రతిఘటనలు చేస్తూ పోరాటం ముందుకు సాగించారు. ఆగస్టు 15 1947 లో భారతదేశానికి స్వతంత్రం వచ్చినప్పటికీ తెలంగాణ ప్రాంతం మాత్రం నిజాం ప్రభువు చేతిలో ఇంకా బందీగా ఉంది, యావత్ భారతదేశ ప్రజలు స్వేచ్ఛ స్వతంత్రాన్ని అనుభవిస్తుంటే తెలంగాణ ప్రాంతంలోని ప్రజలు నిజాం నిరంకుషానికి బలైపోతూనే ఉన్నారు, ఒకవైపు సాయుధ పోరాటం వల్ల నిజాం రాజుకు ముచ్చమటలు పటిస్తున్న తెలంగాణ ప్రజలు , రజాకార్లను, దేశ్ ముఖులను ఊర్ల నుండి తరిమికొడుతుంటే, ఇది ఒక విప్లవాత్మకమైన మార్పుగా వెళుతుందని దక్షిణాది రాష్ట్రాల్లో సాయుధ పోరాట ప్రభావం చూపెడుతుందని భావించిన భారత ప్రభుత్వం ఆనాడు ఆపరేషన్ పోలో చేపట్టి మిలటరీతో తెలంగాణ ప్రాంతమైనటువంటి హైదరాబాదు స్టేట్ ని భారత దేశంలో కలుపుకునేందుకు నిజాం రాజు పై దండయాత్ర చేయడం జరిగింది అలా తీసుకున్న చర్యనే ఆపరేషన్ పోలోగా ఆనాటి భారత ప్రభుత్వం చెబుతుంది. భారత దేశ మిల్ట్రీ హైదరాబాద్ స్టేట్ లో అడుగుపెట్టి నిజాం రాజుకు వ్యతిరేకంగా రజాకారులతో ప్రత్యక్ష యుద్ధం లో దిగారు ఇలా కొన్ని రోజులు సాగినటువంటి ఆపరేషన్ పోలో కి తలొగ్గిన నిజాం ప్రభువు భారత దేశ హెూం శాఖ మంత్రి అయినటువంటి సర్దార్ వల్లభాయ్ పటేల్ గారికి లొంగిపోయి హైదరాబాద్ స్టేట్ ని భారత దేశంలో విలీనం చేస్తున్నట్టు ప్రకటించారు. కానీ, ఆనాటి భారత దేశ ప్రభుత్వం తెలంగాణలో జరుగుతున్నటువంటి సాయుధ పోరాటం, ఇక్కడ ప్రజల చైతన్యాన్ని గమనించి ఈ చైతన్యమంతా కూడా దక్షిణాది రాష్ట్రాల్లో కచ్చితంగా వ్యాపిస్తుందని దాని ప్రభావం యావత్ భారతదేశంపై పడుతుందని దానివల్ల భారతదేశం అంతా కూడా కమ్యూనిస్టు దేశంగా మారే అవకాశం ఉందని గ్రహించి ఆపరేషన్ పోలోను చేపట్టడం జరిగింది. ఈ ఆపరేషన్ పోలో ముసుగులో రజాకారులను, సామాన్యులను, ఒక వర్గ ప్రజలను మరియు సాయుధ పోరాటం వీరులను అంతం చేయడం జరిగింది. మరోవైపు చరిత్రకారుల పుస్తకాల్లో తెలంగాణ ప్రజల మానప్రాణాలను ఆపరేషన్ పోలో ముసుగులో దోచేశారని, కుప్పల కొద్దీ శవాలు విలిన తర్వాత బయటపడ్డాయని అనేకమంది మహిళలు మానాలు కోల్పోయారని చరిత్రకారుల పుస్తకాల్లో లిఖించబడ్డాయ, అందుకనే కమ్యూనిస్టులు ఈ రోజును విద్రోహ దినంగా ప్రకటించాయి, మరోవైపు భారతదేశం దీన్ని విలీనం ప్రక్రియగా ప్రకటించి ఇక్కడి ప్రజలను నిజాం నిరంకుశ పాల నుండి విమోచనం చేశామని ప్రకటించడం జరిగింది. కానీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సెప్టెంబర్ 17 యొక్క ఆనవాళ్లు లేకుండా చేయడం జరిగింది. ఈ రోజును ఒక ప్రత్యేక దినంగా తెలంగాణ అస్తిత్వానికి గుర్తుగా ఆపరేషన్ పోలో అమరవీరులకు, సాయుధ పోరాట అమరవీరులకు ఇక్కడ ప్రజల త్యాగాలకు గుర్తుగా ఈ రోజును జరుపుకోకుండా, చరిత్రను చెప్పుకునే అవకాశం లేకుండా చేసింది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని ఆంధ్ర పెత్తందారులు,ఆనాటి ముఖ్యమంత్రులు ఇలా చరిత్ర కనుమరుగు చేసే ప్రయత్నం జరుగుతుంటే ఇక్కడి ప్రజలు చైతన్యవంతమై 1969లో విద్యార్థి ఉద్యమం చేపట్టి తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలని మా హక్కులను మేము కాపాడుకుంటామని పోరాటం చేశారు ఆనాడు వందలాదిమంది విద్యార్థుల ప్రాణాలను బలికున్నారు ఆంధ్ర పెత్తందార, ముఖ్యమంత్రులు ఆ తర్వాత తెలంగాణ వాదం కొన్ని రోజులు మరుగునపడిన 2001 తర్వాత అది రాజకీయ ఉనికిని పుచ్చుకొని మరో ఉద్యమంగా మారింది అలా సాగుతున్న ప్రయాణంలో 2009లో ఉద్యమం ఉధృతంగా మారి తెలంగాణ రాష్ట్ర సాధన వరకు జరిగింది వేలాదిమంది ప్రజలు ఆత్మ బలిదానాలు చేసుకున్నారు ప్రపంచ చరిత్రలో త్యాగాలు చేసిన వీరులను చూశారు కానీ ఆత్మ బలిదానాలు చేసుకున్నటువంటి అమరవీరులను తెలంగాణ ప్రాంతంలోని చూశాను,ఎందుకంటే ఒకవైపు భారత దేశ ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ప్రజల పైన చేస్తున్నటువంటి అణచివేతను తీవ్రంగా ప్రతిఘటిస్తూన్న, నిస్సహాయ స్థితిలో ఉన్న ప్రజలను చూసి కొంతమంది వారి ఆత్మ బలిదానాలు వలన చలించి తెలంగాణ రాష్ట్రాన్ని ఈ ప్రభుత్వాలు ప్రకటిస్తాయి అనుకున్నారు,అలా చాలా మంది అమరులయ్యారు అలా అమరులైన ప్రతి అమరుడికి జోహార్లు అర్పిస్తూ,తెలంగాణ అస్తిత్వ పోరాటం ప్రపంచానికే ఆదర్శమని ఇక్కడ ప్రజలు చెబుతుంటారు చివరిగా వివిధ పార్టీలు సెప్టెంబర్ 17న జాతీయ జెండా ఎగురవేసి అమరవీరులకు నివాళులర్పిస్తూ కార్యక్రమాలు నిర్వహించిన అధికారికంగా సెప్టెంబర్ 17న ఇంతవరకు నిర్వహించలేదు కానీ ఈసారి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన దినోత్సవం గా ప్రకటించి అధికారికంగా నిర్వహించబోతోంది దానికి తెలంగాణ ప్రజల తరుపున ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ,ఈ దినోత్సవం రోజున ముందుగా సాయుధ పోరాటం, విద్యార్థి ఉద్యమం, మలిదశ ఉద్యమంలో అమరులైనటువంటి వీరులకు,ఆపరేషన్ పోలో అమరులైనటువంటి అమాయక ప్రజలకు,వీరులకు శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబాలకు సరైన న్యాయం చేసి,ఉద్యమమే ఊపిరిగా బతికినటువంటి ఉద్యమకారులను గుర్తించి వారి త్యాగాలకు తగిన గుర్తింపుని ఇవ్వాలని వారికి ఉద్యమకారుల పెన్షన్లతో గౌరవించాలని ప్రతి ఉద్యమకారుడికి 250 చదరపు గజాల్లో ఇళ్లను కట్టించి ఇవ్వాలని అర్హులైన వారికి ప్రభుత్వ ఉద్యోగాల్లో స్పెషల్ కోటను ప్రకటించి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, ఈ ప్రభుత్వానికి ఉద్యమకారుల తరపున కోరుకుంటున్నాం. ఏదేమైనాప్పటికీ చరిత్రలో తెలంగాణకు తీవ్రమైన అన్యాయం జరిగిందని సాయుధ పోరాట అమరవీరుల చరిత్రను కనుమరుగు చేసే ప్రయత్నం ఇక్కడ ఆధిపత్య కులాలు మరియు ఆంధ్ర పెత్తందారులు ముఖ్యమంత్రులు చేసి, అమరవీరుల అస్తిత్వాన్ని కోల్పోయే విధంగా చేయడం దుర్మార్గమని ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం మన చరిత్రను ప్రపంచం మొత్తానికి తెలియజేసే విధంగా పుస్తకాలను రూపొందించి దేశ,విదేశాలకు తెలంగాణ చరిత్రను వ్యాప్తి చెందేలా చేయాలని కోరుకుంటూ ధన్యవాదాలతో.....తాడిశెట్టి క్రాంతి కుమార్ తెలంగాణ ఉద్యమకారుడు,రాజకీయ విశ్లేషకుడు, హనుమకొండ జిల్లా జేఏసీ కన్వీనర్,తెలంగాణ జిల్లాల పూలే యువజన సంఘం కన్వీనర్,వరంగల్ నల్గొండ ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ కంటెస్టెడ్ కాండేట్.

# గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులకు పోలీస్ శాఖ హెచ్చరికలు

-కేసముద్రం పోలీస్ స్టేషన్ పరిధి లోని ప్రజలకు పోలీసు వారి హెచ్చరిక



**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం:**

గణేష్ ఉత్సవాలు నిర్వహిస్తున్న కమిటీలకు మరియు కమిటీ సభ్యులకు మరియు ప్రజలకు పోలీస్ శాఖ హెచ్చరిక ఏమనగా గణేష్ నిమజ్జనం దృష్ట్యా శోభాయమాన యాత్ర నిర్వహించువారు పోలీస్ శాఖ విధించిన సూచనలు తప్పనిసరిగా పాటించాలని లేనిచో వారిపై చట్ట ప్రకారం చర్య తీసుకుంటామని స్థానిక ఎస్సై మురళీధర్ రాజ్ తెలిపారు శోభాయమాన యాత్ర లలో డీజే సౌండ్ బాక్స్ లను ఉపయోగించ రాదని ఎవరైనా ఉపయోగించిన సౌండ్ బాక్స్ లను ను సీజ్ చేయడమే కాకుండా వారిపై చట్ట ప్రకారం చర్యలు చర్యలు తీసుకుంటామని తెలిపారు. శోభాయమాన యాత్రలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కమిటీ వారు మరియు కమిటీ సభ్యులు బాధ్యులు అవుతారని హెచ్చరించారు. విద్యుత్ తీగలను మరియు వచ్చే పోయే వాహనాలను గమనించుకుంటూ యాత్రను నిర్వహించాలని శోభాయమన యాత్రలో అశ్లీల నృత్యాలు గానీ మతవిద్వేషాలు రెచ్చగొట్టే వ్యాఖ్యలను గాని అట్టి పాటల్ని గాని ప్రదర్శించకూడదని అన్నారు. శోభాయ మన యాత్రలో బాణాసంచా కాల్చుట పూర్తిగా నిషేధము, ఇట్టి విషయాన్ని ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. నిమర్జనం సమయంలో నీటి వద్ద తగు జాగ్రత్తలు పాటించవలెను మరియు నీటి వద్దకు చిన్న పిల్లలను రానీయకుండా తగు జాగ్రత్తలు పాటిస్తూ నిమర్జన కార్యక్రమం నిర్వహించుకోవాలని ఎస్సై మురళీధర్ రాజ్ హెచ్చరించారు.

# మాల సహకార సంఘం ఏకగ్రీవ ఎన్నిక

-అధ్యక్షులుగా పురం రమేష్



**తరంగాలు /ప్రతినిధి, కేసముద్రం :**

కేసముద్రం మండలం అమీనాపురం గ్రామం మాల సహకార సంఘం సర్వసభ్య సమావేశం మున్నూరు కాపు సంఘం ఫంక్షన్ హాల్ లో నిర్వహించి అనంతరం ఏకగ్రీవంగా ఎన్నికలు నిర్వహించారు. 50 మంది సభ్యులు 16 లక్షల మూలధనంతో 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న అమీనాపురం మాల సహకార సంఘం. తిరిగి 6వ సారి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు గా పురం రమేష్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా కోడి రెక్క వెంకన్న, ఎన్నిక కాగా ప్రధాన కార్యదర్శి రుద్రపాటి వినోద్ రాజు, కోశాధికారి గా బొల్లెద్దు చందర్, సహాయ కార్యదర్శి గా పెరుమాళ్ళ రామకృష్ణ , సహాయ కోశాధికారి గా నాగేల్లి దాసు, సలహాదారు నాగలి ఆంధ్రయ్య , బొల్లెద్దు విజయ్, బొల్లెద్దు యాకయ్య. బుల్లెద్దు ధర్మయ్య ఎన్నికయ్యారు , పది వసంతాలు పూర్తి చేసుకోవడానికి సహకరించిన ప్రతి సభ్యుడికి అభినందనలు తెలిపారు..

# హనుమాన్ నగర్ లో మహిళలు భక్తి శ్రద్ధలతో కుంకుమ పూజ

**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**

వరంగల్ పశ్చిమ నియోజకవర్గం హనుమాన్ నగర్ పట్టణ 54వ వార్డు గణేష్ మిత్ర మండలి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సామూహిక కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించగా స్థానిక మహిళలు సామూహికంగా పాల్గొని కుంకుమార్చన పూజలు నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా గణేష్ విగ్రహ ప్రతిష్టాపన చేసి ప్రతి సంవత్సరం మాదిరిగా ఈ సంవత్సరం కూడా మహిళలతో సామూహిక కుంకుమార్చన పూజ నిర్వహించడం ఎంతో సంతోషకరమని మహిళలు భక్తిశ్రద్ధలతో గౌరమ్మ అమ్మవారిని కుంకుమ పసుపు రూపంలో అమ్మవారిని తీర్చిదిద్దుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.కాలనీలో నెలకొల్పబడిన వినాయక విగ్రహం వద్ద పూజలు నిర్వహించిన అనంతరం కుంకుమ పూజను నిర్వహించారు. మహిళలు సంప్రదాయకంగా నిర్వహించుకునే పూజలలో ప్రధాన మైన కుంకుమ పూజలో వాడబడే కుంకుమను దేవతలు శిరోభూషణంగా భావిస్తారని,తమ పసుపు







కుంకుమలను చల్లగా చూస్తాడని మహిళలు నమ్ముతారు.అనంతరం ఈ పూజను శక్తి స్వరూపిణి అయిన పార్వతీదేవికి సమర్పించారు.మహిళలంతా దీర్ఘకాలంగా సుమంగళిగా ఉండాలని,పట్టణ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకోవడం జరిగింది. అనంతరం స్వామివారికి దాదాపు 60 రకాల నైవేద్యాలను సమర్పించడం జరిగింది. తదుపరి విద్యార్థిని విద్యార్థులతో సరస్వతి పూజ నిర్వహించారు గణేష్ మిత్రమండలి యూత్ అసోసియేషన్ ప్రతి సంవత్సరం గణేష్ నవరాత్రి ఉత్సవాలలో విద్యార్థి విద్యార్థులకు యువకులకు మహిళలకు అనేక సాంస్కృత కార్యక్రమాలు నిర్వహిస్తూ భావితరాలకు మన పద్ధతులు సాంప్రదాయాలు తెలిసే విధంగా అనేక కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని అన్నారు. గణేశుని నిమజ్జన శోభాయాత్ర యూత్ సభ్యులందరూ శాంతియుతంగా భక్తిశ్రద్ధలతో భజనలతో నిర్వహించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు భక్తులు కాలనీ ప్రముఖులు తదితరులు పాల్గొనడం జరిగింది.నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రతిరోజు ఒక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.

# వక్రదంతునికి 108 రకాల నైవేద్యాలతో మహాపూజలు



**తరంగాలు ప్రతినిధి/ జఫర్గడ్ :**



మండల కేంద్రంలోని ఆర్యవైశ్య సంఘం హాలులో కొలువుదీరిన వక్రదండతుడికి ఆదివారం 108 రకాల నైవేద్యాలతో మహాపూజా కార్యక్రమాలను నిర్వహించారు. వారం రోజులుగా భక్తులచే పూజలందుకుంటున్న గణేషునికి ఆర్యవైశ్య మహిళలు ప్రతి ఇంటి నుండి ఐదు రకాల నైవేద్యాలను తీసుకుని వచ్చి పూజలను నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిదంగాసమాజంలో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో ప్రజలచే మమేకమై ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తున్న మండల పాత్రికేయ బృందాన్ని ఆర్యవైశ్య గణేష్ ఉత్సవ కమిటీ, ఆర్యవైశ్య మండల శాఖ,పట్టణశాఖ,శాలువలతో ఘనంగా సన్మానించారు.ఈ సన్మాన కార్యక్రమంలో చిట్టిమళ్ళ కృష్ణమూర్తి, గందె సోమన్న, బజ్జూరి సుధీర్ అంచూరి యుగంధర్ , రేవూరి శ్రీనివాస్ ,దాంశెట్టి రామయ్య, పాలకుర్తి రాజన్న,ఇమ్మడి అశోక్ , బెలిదె హరిశంకర్ ,దొడ్డ రమేష్ ,రాజ్ కుమార్ ,బజ్జూరి కృష్ణమూర్తి,బజ్జూరి మణికాంత్ తదితరులు పాల్గొన్నారు.

# చెన్నారావుపేట ఎస్ఐ రాజేష్ రెడ్డిని కలిసిన

## -బిఆర్ఎస్ మండల నాయకులు...




**తరంగాలు/నర్సంపేట ఆర్సీ :-**

చెన్నారావుపేట ఎస్ ఐ రాజేష్ రెడ్డి ని మండల బిఆర్ ఎస్ నాయకులు అమ్మ రాజేష్ మర్యాదపూర్వకంగా కలిశారు.ఇటీవల బదిలీ పై వచ్చిన ఎస్ ఐ ని మండల నాయకులు అమ్మ రాజేష్ స్థానిక నాయకులతో పోలీస్ స్టేషన్ లో కలిసి పుష్ప గుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు పల్లకొండ తిరుపతి, మేడి రాజ్ కుమార్, అమ్మ రవి, మరాఠీ రవి, అన్న రమేష్, ముసుకు రామకృష్ణ, మేడి రమేష్, నాంపెల్లి రాజు, అమ్మ వీరస్వామి, మేడి సతీష్, బాలు, తదితరులు పాల్గొన్నారు.

# చిన్ననాటి స్నేహితునికి ఆర్థిక సహాయం



**తరంగాలు ప్రతినిధి/ జఫర్గడ్ :**

మండల కేంద్రం లోని స్థానిక పాఠశాలలో ఎస్ఎస్సి బ్యాచ్ 1997-98సంవత్సరంలో చదివిన తోటి మిత్రుడు అనారోగ్యానికి గురై కోలుకున్న బొరగాని గోపాల్ ను (సాగరం) వారి మిత్రులు కలసి పరమార్శించారు. ఈ సందర్భంగా రూ.25వేలు మిత్రునికి ఆర్థిక సహాయం అందజేసి స్నేహ బందాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో బైరి రవి , ఈరబత్తిని విజయ్, రొడ్డ రాజు, బజ్జూరి శ్రీధర్ హుస్సేన్,ఇల్లందుల బాబు కత్తుల మొగిలి తదితరులు పాల్గొన్నారు.

# ఇంద్రపాల నగారం లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం.



**తరంగాలు/చౌటుప్పల్/**

ఇంద్రపాల నగరం గ్రామంలోని 2003 ౹2004 వ పదవతరగతి పూర్వపు విద్యార్థుల సమ్మేళన కార్యక్రము ఏర్పాటు చేయడం జరిగింది ,ఈ యొక్కకార్యక్రమంలో ,ఉపాధ్యాయులు,విద్యార్థులు,మాట్లాడుతూ వారి స్కూల్ నాటి విషయాలను తలుచుకొని అందరూ సంతోషంగా కలుసుకొని చిన్ననాటి స్మృతులను గుర్తుచేసుకున్నారు,విద్యార్థులు సింగర్ బోయిన గణేషు, గర్దాస్ వినయ్, చిన్నపాక క్రాంతి కుమార్, కూరెళ్ళ మహేష్ కుమార్, రాదారపు మహేష్, మర్రి శంకర్, వంగాల అరవిందు, కేశకిరణ్, మురళి ,కూరేళ్ల స్వామి ,అశోకు, కాటన్ నరసింహ, అనేకమంది విద్యార్థులు యొక్క కార్యక్రమానికి పాల్గొనడంతో పాటు గ్రామాపెద్దలు ప్రధానంగా పాల్గొనడం జరిగింది.

# ఇంజనీర్లకు ఘన సన్మానం

## -ఇంజనీర్లకు శుభాకాంక్షలు తెలిపిన హన్మకొండ సోషల్ మీడియా అద్యక్షుడు కేతిడి దీపక్ రెడ్డి...



**తరంగాలు ప్రతినిధి /వరంగల్ :**

సాంకేతిక రంగంలో విప్లవాల సృష్టించి భారత దేశ గౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య అని హన్మకొండ సోషల్ మీడియా జిల్లా అద్యక్షుడు కేతిడి దీపక్ రెడ్డి అన్నారు. ఇంజనీర్స్ డే (శ్రీ మోక్షగుండం విశ్వశ్వరయ్య జయంతి )సందర్భంగా హన్మకొండ 59 వ డివిజన్ లో ఇంజనీర్లు అజ్మీరా శ్రీకాంత్, రవి లను హన్మకొండ జిల్లా సోషల్ మీడియా అద్యక్షుడు కేతిడి దీపక్ రెడ్డి వారిని శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఇంజనీర్లకు శుభాకాంక్షలు తెలియజేశారు.మహా నగర అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతున్న ఇంజనీర్లను అభినందనలు తెలిపారు.

# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలి

## -వర్ధన్నపేట మున్సిపల్ చైర్ పర్సన్ ఆంగోతు అరుణ



**తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట:**



దేశంలో రోజురోజుకూ వాతావరణ కాలుష్యం పెరిగిపోతున్న సందర్భంలో.. మారుమూల పల్లెల్లో సైతం ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరుగుతుండటం శుభపరిణామమని వర్ధన్నపేట మున్సిపల్ చైర్ పర్సన్ ఆంగోత్ అరుణ అన్నారు. వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఏడిఎంఎస్ ఎలక్ట్రిక్ వాహనాల షోరూంను ఆమె ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని గుర్తు చేశారు. ఎలక్ట్రిక్ వాహనాలకు ప్రభుత్వాలు సైతం రాయితీలు కల్పించడం సంతోషకరమని, కాలుష్యాన్ని తగ్గించే బాధ్యత ప్రభుత్వాలతో పాటు పౌరులుగా మనందరిపై ఉందని ఆమె గుర్తు చేశారు. ఎలక్ట్రిక్ వాహనాలతో కాలుష్యాన్ని తగ్గించడంతోపాటు పెట్రోల్ , రిపేర్ ఖర్చులు భారాన్ని తగ్గించుకోవచ్చని సూచించారు.రానున్న రోజులన్నీ ఈవీ లదేనని యువతరం ఎలక్ట్రిక్ వాహనాల వాడకంపై మక్కువ చూపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎడిఎంఎస్ డిస్ట్రిబ్యూటర్స్ అల్లం ప్రవీణ్ రెడ్డి, ఏడిఎమ్మెస్ ప్రతినిధులు గజ్జల రమేష్,నేతావత్ రాజేందర్,భానోత్ వీరన్న,పోశాల శ్రీనివాస్, రాయపురం కుమారస్వామి, పూజారి రఘు, రాజమణి, రవీందర్, కమిషనర్ జోనా తదితరులు పాల్గొన్నారు.

# బొల్లికుంటలో గణనాథుడికి ఘనంగా పూజలు

## -అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంఎల్ఏ రేవూరి



**తరంగాలు/సంగెం**

గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ పరిధిలోని 17వ డివిజన్ బొల్లికుంట గ్రామంలో శ్రీ మహా గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి నాకౌట్ బాయ్స్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి విచ్చేసి విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ అన్ని దానాల్లోకెల్లా అన్నదానం మహా దానమని అన్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాలుపంచుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఆధ్యాత్మిక భావంతో మానసిక శక్తి సిద్ధించడంతో పాటు సేవా దృక్పథం అలవడుతుందని, స్నేహపూర్వక వాతావరణం నెలకొంటుందన్నారు. వినాయక చవితి నవరాత్రులు ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో జరుపుకుంటూ లోక క్షేమం కోసం పూజలు, అన్నదానాలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ఆ గణనాథుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలు ఆయురారోగ్యాలతో కలకాలం వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు.

# ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జనం జరుపుకోవాలి...

## -నెక్కొండ ఎస్ ఐ మహేందర్...

**తరంగాలు/ నర్సంపేట ఆర్సీ :-**



ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జనం జరుపుకోవాలని నెక్కొండ ఎస్ ఐ మహేందర్ సూచించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ నెక్కొండ మండలం పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాల ప్రజలందరికీ నెక్కొండ ఎస్సై మహేందర్ మరొకసారి వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. నేడు జరగబోయే గణేష్ నిమజ్జన కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటూ,నిమజ్జనాలు చేయాలని కోరారు.నిమజ్జనానికి వెళ్లే ముందు వాహన డ్రైవర్లు పైన కరెంటు వైర్లను తప్పక చూసుకోవాలన్నారు.మద్యం సేవించి విగ్రహాలు తీసుకువెళ్లే వాహనాలను నడుపొద్దని తెలిపారు.నిమజ్జనం చేసే చోట విగ్రహాన్ని అక్కడ ఉన్న సిబ్బంది అనగా పోలీసు వారు, రెవెన్యూ,పంచాయతీ కార్యదర్శులు, ఇరిగేషన్, విద్యుత్, పై వారిలో ఉన్నవారు మీకు తగు సూచన చేసిన విధంగా నిమజ్జనం చేయాలన్నారు.అదేవిధంగా ఒక విగ్రహం వెనుక ఒకరు ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా శాంతియుతంగా నిమజ్జనం చేయవలసిందిగా నెక్కొండ ఎస్సై ఒక ప్రకటన ద్వారా తెలిపారు.

## ఖోఖో క్రీడా ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న జంగా రాఘవరెడ్డి



**తరంగాలు ప్రతినిధి/ వరంగల్ :**




తెలంగాణ ఖో ఖో అసోసియేషన్ సౌజన్యంతో హైదరాబాద్ జిల్లా ఖో ఖో సంఘం ఆధ్వర్యంలో మౌలాలి హౌసింగ్ బోర్డ్ కాలనీలో తెలంగాణ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ ఖో ఖో పోటీలు ఈ నెల 13నుండి ఆదివారం వరకు నిర్వహించారు. ఈ ముగింపు కార్యక్రమానికి తెలంగాణ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ లిమిటెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై విజేతలకు బహుమతులు ప్రదానం చేసి శుభాకాంక్షలు తెలిపారు . ఇందులో తెలంగాణ ఉమ్మడి పది జిల్లాల బాలికల జట్లు, అధ్యక్ష కార్యదర్శులు, రాష్ట్ర సంఘం బాద్యులు, న్యాయనిర్నేతలు కలిపి దాదాపుగా 400 మంది పాల్గొన్నారని తెలంగాణ ఖో ఖో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాతి కృష్ణమూర్తి తెలిపారు. వీరందరికి చక్కటి వసతి, మంచి భోజన సౌకర్యాలు కల్పించి సహాయ సహకారాలు అందించిన శ్రీ సాయి మోడల్ హై స్కూల్ మల్లాపూర్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. బాలికల విభాగంలో మొదటి నాలుగు స్థానాలలో ఆదిలాబాద్, నల్గొండ, రంగారెడ్డి, మహబూబ్ నగర్ విజేతలు గా నిలువగా బాలుర విభాగంలో ఆదిలాబాద్, రంగారెడ్డి, వరంగల్, మహబూబ్ నగర్ జట్లు విజేతలు గా నిలిచాయి.

## ఘనంగా అన్నదాన ప్రసాద కార్యక్రమ నిర్వహణ




**తరంగాలు న్యూస్ నర్సింహులపేట**

నర్సింహులపేట మండలంలోని రామన్నగూడెం గ్రామంలో వినాయక నవరాత్రుల ఉత్సావాలలో భాగంగా రెడ్డి బజార్,ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న గణనాధుని ఉత్సావాలలో ఆదివారం ఘనంగా అన్నదాన కార్యక్రమాన్ని దాతల సహకారంతో నిర్వహించారు. కార్యక్రమంలో మంద.దర్మరెడ్డి, మంద కర్ణాకర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, అబ్బోరి చంద్రారెడ్డి , దొంతు విజయ్, మంద చిన్న వెంకన్న, జగన్ రెడ్డి, యూత్ సభ్యులు సురేష్, ఉపేంద్ర చారి, రవికుమార్, దేవేందర్, సన్నీకుమార్ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు వివో ఆర్థిక సహాయం

### మృతుల కుటుంబాలకు సేవ నిధి అందజేత



**తరంగాలు ప్రతినిధి/ వర్ధన్నపేట:**

వర్ధన్నపేట మండలంలోని ఉప్పరపల్లిలో వివిధ కారణాలతో ఇటీవల మృతి చెందిన చెలకలపల్లి యాకయ్య, పసునూరి లక్ష్మీనారాయణ, కుటుంబాలకు శ్రీ మణికంఠ గ్రామైక్య సంఘం సామాజిక సేవ నిధి ఆర్థిక సహాయాన్ని ఒక్కొక్కరికి 5000 చొప్పున 10,000 విలువ గల చెక్కులను ఆదివారం డిఆర్డిఏ-సెర్ప్ కమ్యూనిటీ కోఆర్డినేటర్ గోలి కొమురయ్య వివో ప్రతినిధులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మహిళా స్వయం సహాయక సంఘంలో సభ్యురాలు అయ్యుండి మణికంఠ గ్రామైక్య సంఘంలో సామాజిక సేవ నిధి క్రింద సంవత్సరానికి 100 రూ,, చెల్లించాలి. అలా సభ్యత్వం కలిగిన ప్రతి సభ్యురాలి కుటుంబంలో భార్య, భర్త లలో ఎవరు మరణించిన అట్టి కుటుంబానికి ఒకరికి 5000 చొప్పున ఆర్థిక సహాయం వివో సామాజిక నిధి నుండి అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివో అధ్యక్ష కార్యదర్శులు భవాని, యాకలక్ష్మి,ఇతర ఓబి సభ్యులు సంధ్య,సునీత, నర్మదా,పూజ, ఆదర్శ సంఘాల అధ్యక్షుడు ఆగపాటి శ్వేత, రాధిక, రజిత, తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రజెండాలు ఏకం కావాలి

**-మనువాదానికి ఎర్రజెండా ల ఐక్యతే ఏకైక ప్రత్యామ్నాయం**
**-తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవ సందర్భంగా వర్ధన్నపేట నుండి పాలకుర్తి వరకు బైక్ ర్యాలీ**
**-యంసిపిఐ (యు) కేంద్ర కమిటీ సభ్యుడు గోనె కుమారస్వామి**



**తరంగాలు ప్రతినిధి/ వర్ధన్నపేట:**

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవ సందర్భంగా ఆదివారం వర్ధన్నపేట నుండి పాలకుర్తి వరకు బైక్ ర్యాలీ తీశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యంసిపిఐ (యు) కేంద్ర కమిటీ సభ్యుడు గోనె కుమారస్వామి హాజరై మాట్లాడుతూ ఎన్నో త్యాగాలు పోరాటాలు చేసి దొరలు, జాగీర్దాల నుంచి, నైజాం ముష్కర రాబందు ల నుంచి విముక్తి సాదించిన గడ్డ వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట గడ్డ ఈ గడ్డ కు ప్రపంచంలో నలు దిశల పేరు ప్రఖ్యాతులు రావటానికి ఆంధ్రమహాసభ, కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కారణం అని అన్నారు. అశేష త్యాగాల చరిత్ర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్ర అని, నాడు బాషా వివక్ష కు వ్యతిరేకంగా, దొరలు, జాగీరు దారులు సాగించే వెట్టిచాకిరి, లేవి గల్లాలకు వ్యతిరేకంగా, మహిళలపై సాగుతున్న అత్యాచారానికి వ్యతిరేకంగా, భూమి భుక్తి విముక్తి కోసం సాగిన మహత్తర పోరాటం వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం అని,ఈ పోరాటం పై భూస్వామ్య పెత్తందారీ వ్యవస్థ ఎంత నిర్బంధం సాగించారో వీరికి అండ దండలు గా ఉన్న రజాకార్లు, పటేల్ యూనియన్ సైన్యం తో తెలంగాణ సాయుధ పోరాటం పై విచక్షణ రహితంగా సాగించిన నరమేధం లో 4000 మంది తెలంగాణ బిడ్డలు నాడు వీరమరణం చెందారని తెలిపారు. పలితంగా మూడు వేల గ్రామాల్లో గ్రామ రాజ్యాలను ఏర్పాటు చేసి, పది లక్షల ఎకరాల భూములు పంచిన చరిత్ర ఈ సాయుధ తెలంగాణ పోరాట చరిత్ర ది అని అన్నారు. ఈ పోరాటం లో నాడు బీంరెడ్డి నరసింహారెడ్డి, దేవుల పల్లి వెంకటేశ్వరరావు, రావి నారాయణరెడ్డి, మద్ది కాయల ఓంకార్, నల్ల నరసింహులు,దర్మ బిక్షం, ముగ్దుం మైనోద్దీన్, మద్ది కాయల లక్ష్మీక్క , మల్లు స్వరాజ్యం, ఆరుట్ల కమలాదేవి, రామచంద్ర రెడ్డి, ఇలా ఎందరో యోధులు కలిసి సాగించిన ఈ పోరాట స్పూర్తితో నేడు చీలిన ఎర్రజెండా కమ్యూనిస్టు పార్టీ లు అన్ని కూడా వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్పూర్తితో నేడు ఏకం కావడమే మనువాదానికి నిజమైన ప్రత్యామ్నాయం అని అన్నారు. కమ్యూనిస్టు పార్టీ లు చీలిక వలన తెలంగాణ సాయుధ పోరాటానికి సంబంధం లేని బిజెపి వారు,ఈ మహత్తర తెలంగాణ




సాయుధ పోరాటాన్ని హిందూ, ముస్లీం కొట్లాట గా చిత్రీకరణ చేస్తున్న తీరు కమ్యూనిస్టు ఉద్యమం చీలిక యే కారణం అని వీళ్ళకి సరైన బుద్ధి చెప్పాలంటే ఎర్రజెండా లు అన్ని ఈ సాయుధ పోరాట వార్షికోత్సవ స్పూర్తితో ఏకం కావాలి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వరంగల్ డివిజన్ కార్యదర్శి మంద రవి, జిల్లా కమిటీ సభ్యులు గుగులోతు అరుణ్ నాయక్, కనకం సంధ్య, బత్తిని కుమారస్వామి, ఉడుత గణేష్, ఉడుత బిక్షపతి, నల్లమల్ల కిరణ్, బత్తిని ప్రశాంత్, అశోక్, రాజు, ఎండి ఖాజర్ బాషా, సాంబరాజు తదితర నాయకులు పాల్గొన్నారు.

# హమాలి సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి

**-హామాలి సంఘం డిమాండ్**

**తరంగాలు న్యూస్ - దంతాలపల్లి**

సెప్టెంబరు 30 న చలో హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద ధర్నాను యూ జయప్రదం చేయండి. దంతాలపల్లి మండలం పెద్ద ముప్పారంలో వాల్ పోస్టర్ ఆవిష్కరించిన అమాలి కార్మికులు కార్మిక నాయకులు మాట్లాడుతూ మోహను . సిహెచ్ కుమార్ స్వామి మాట్లాడుతూబిజెపి మోది ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేసింది స్వదేశీ జాతీయత దేశభక్తి పేరుతో ప్రభుత్వ రంగ సంస్థలను ఆస్తులను అంతస్తులను సహజ వనరులను ఖనిజ సంపదను కార్పొరేట్ సంస్థలకు అమ్మి వారి ఆస్తులను సంపదను పెంచింది కార్పొరేట్ సంస్థల ప్రయోజనాలపై కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 చట్టాలను నాలుగు 4 కోడు లుగా మార్చి నాలుగు కోట్ల కార్మిక వర్గం సంఘ హక్కులు సమ్మె హక్కులపై దాడికి దిగింది కార్మిక వర్గం దేశ వ్యాప్త నిరసనలు పార్లమెంటు ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని వాటి అమలును ఆపింది. 3 వా దప అధికారంలోకి రాగానే 100 రోజుల్లో లేబర్ కోడులను అమలు చేస్తానని ప్రకటించింది కేంద్రం బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి బొగ్గు గనులతో సహా అన్ని రంగాల గనులను వేలం పాటలు పెట్టి ప్రైవేటు సంస్థలకు అప్పగిస్తున్నారు బ్రిటిష్ కాలం నాటి వలసవాతా చట్టాలను సవరించి పౌరులకు స్వేచ్ఛ సత్వారం న్యాయం చేస్తామని మూడు నేరచట్టాలను సవరించి జూలై 1న 2024 నుండి అమలు చేస్తుంది ఈ నేర చట్టాల్లో 90% శాతం యధాతధంగా ఉంచి పేరు మార్చి సెక్షన్లు మార్చింది వలసవాద చట్టాల కంటే మరింత ప్రమాదకరంగా సర్వాధికారాలు పోలీసు యంత్రంగానికి ఇచ్చింది పౌరుల సంఘాల ప్రశ్నించే గొంతుకల పార్టీలపై ఉక్కు పాదం మోపి అనిసి వేసే విధంగా ఈ చట్టాలను సవరించింది ప్రభుత్వ రంగ సంస్థలలో పర్మెంటు కార్మికులను తగ్గించి కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికులను నియమిస్తున్నారు సమాన పనికి సమాన



వేతనం లేదు కనీస వేతనం అమలు జరగడం లేదు ఇతర చట్టబద్ధ హక్కులు లేవు ఆశ అంగన్వాడి మధ్యాహ్న భోజనం కేజీ బీవీ తదితర కేంద్ర ప్రభుత్వ సంస్థల్లో పనిచేస్తున్న కార్మికులను వెట్టిచాకిరితో పనిచేస్తున్నారు టిఆర్ఎస్ ప్రభుత్వం గత పది సంవత్సరాల్లో కార్మిక వర్గానికి ఇచ్చిన ఏ హామీని అమలు చేయలేదు తమ డిమాండ్ల సాధనకై పోరాటాలు చేసిన కార్మిక వర్గం పై బెదిరింపులు అదిరింపులు అణచివేతలకు అక్రమ అరెస్టులకు పూనుకుంది 73 షెడ్యూల్ రంగాలలో .1 కోటి పది లక్షల మంది కార్మికులకు గత పది సంవత్సరాలుగా కనీస వేతన జీవోలు రాలేదు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచలేదు రాష్ట్రంలో 3 లక్షల మంది ప్రభుత్వ రంగ సంస్థలలో పరిశ్రమలలో పనిచేసే కాంట్రాక్టర్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మెంటు చేస్తామన్న హామీ అమలుకు నోసుకోలేదు మోటర్ హమాలి తదితర సంఘటిత రంగ కార్మికులకు సంక్షేమ బోర్డులు లేవు బీడీ కార్మికుల కనీస వేతన జీవో నేటికీ ఫైనల్ చేయలేదు జీవన భృతికై ఆకాంక్షలు తొలగించి బీడీ కార్మికులందరికీ జీవో భృతి ఇస్తామన్న హామీ అమలు కాలేదు అందుకే ఎన్నికల్లో అన్ని వర్గాల వ్యతిరేకతను చవిచూచింది రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలు అవుతుంది ఎన్నికల సందర్భంగా కార్మిక డిక్లరేషన్ ప్రకటించింది కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు ఏ మాత్రం ప్రయత్నం చేయడం లేదు. ఎన్ టి పి సి లో 5% మాత్రమే పర్మినెంట్ కార్మికులు ఉన్నారు 90% పైగా కాంటాక్ట్ కార్మికులు పనిచేస్తున్నారు కనీస వేతనం జీవో తప్ప ఇతర చట్టబద్ధ సౌకర్యాలు అమలు కావడం లేదు ఉత్పత్తుల్లో లాభాలలో కాంట్రాక్టర్ కార్మికులు కీలకం కార్మిక వర్గం సమస్యల పరిష్కారానికై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణం అమలుకు పూనుకోవాలని డిమాండ్ చేస్తున్నాం కార్మిక వర్గం సమస్యల పరిష్కారానికి సెప్టెంబర్ లో దేశ యాప్తం గా అన్ని రాష్ట్రాల్లో ప్రచార కార్యక్రమంలో భాగంగా ప్రదర్శనలు ధర్నాలు నిర్వహించాలని ఐ ఎఫ్ టి యు జాతీయ కమిటీ పిలుపునిచ్చింది ఈ పిలుపులో భాగంగా తెలంగాణ రాష్ట్ర కమిటీలు ఆధ్వర్యంలో 24 సెప్టెంబర్ లో 30న చలో హైదరాబాద్ కార్యక్రమం చేపట్టింది ఇందిరా పార్కు దగ్గర జరిగే ధర్నాకు అన్ని రంగాల కార్మికులు సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని అదేవిధంగా ఈ నెల 19న ఖమ్మంలో జరుగు ప్రాంతీయ సదస్సును జయప్రదం చేయాలని కార్మికులకు విజ్ఞప్తిచేస్తున్నాం ఈ కార్యక్రమంలో ఊడుగుల గంగయ్య,దేవర సోమయ్య భూపతి ఉమేష్, కొడుకు గంటి హనుమంతు,ఆగయ్య ఆవుల లింగయ్య, కే లింగయ్య,ఈదురు శంకరు ధర్మారపు కృష్ణ,ముత్యం రమేష్, ధర్మారపు శంకరయ్య,రెడ్డి,తదితరులు పాల్గొన్నారు

# గణపయ్య ఆశీస్సులు అందరిపై ఉండాలి..

**-గడి బజార్ లో మహా అన్నదానం**


**తరంగాలు న్యూస్ - నర్సింహులపేట**

నర్సింహుల పేట మండలంలోని గడి బజార్ లో ఆదివారం శ్రీదేవి విఘ్నేశ్వర భక్త బృందం అసోసియేషన్ అధ్యక్షుడు పొన్నం సోమేశ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి




ఉత్సవాల్లో భాగంగా 9వ రోజు మహా అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎర్ర వెంకటేశ్వర్లు, కదుదుల రామకృష్ణ, కదుదుల వెంకన్న, రావుల ఉమేష్, కదుదుల కృష్ణ, పొన్నం రఘు, కదుదుల రాజు, దిలీప్, మహేష్, వెంకటేష్, సాయి ప్రకాష్, అఖిల్, సంతోష్, కిరణ్, గ్రామ ప్రజలు, మహిళలు, పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# గణేష్ నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు పూర్తి



-జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్,.ఆదనపు కలెక్టర్, అధికారులతో కలిసి ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్.
-నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాల మేరకు కోట చెరువుగ్గాలో గణేష్ విగ్రహాల నిమజ్జనం నిషిద్ధం.
-వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా..





**తరంగాలు ప్రతినిధి/ వరంగల్:**
గణేష్ నిమజ్జనోత్సవాలను ప్రశాంత వాతావరణం లో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు జిల్లా కలెక్టర్ సత్య శారదా పేర్కొన్నారు. ఆదివారం వరంగల్ పట్టణంలోని చిన్నవడ్డేపల్లి చెరువు, బెస్తం చెరువు,ఉర్సు రంగసముద్రం చెరువు,అగర్తల చెరువు తదితర గణేష్ నిమజ్జన ప్రాంతాల ఏర్పాట్లను కలెక్టర్ క్షేత్ర స్థాయిలో జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాఖేడే, ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి సంబంధిత శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూనేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాల మేరకు కోట చెరువులో గణేష్ విగ్రహాల నిమజ్జనం నిషేధించడం జరిగిందని, ఈ చెరువుకు బదులుగా సమీపంలో గల దేశాయిపేటలోని చిన్నవడ్డేపల్లి చెరువులో అదనంగా క్రేన్లు, ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు. కావున గణేష్ ప్రతిమలను కోట చెరువులో నిమజ్జనం చేయకుండా గణేష్ ఉత్సవ కమిటీలు, భక్తులు సహకరించాలని కలెక్టర్ కోరారు.భక్తులకు అసౌకర్యం కలుగకుండా, ఏలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలన్నారు. చెరువు వద్ద బారికేడ్లు క్రేయిన్లను, లైటింగ్‌ను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. చెరువులు, కాలువల్లో భారీగా నీరు ఉన్నందున ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా డీఆర్ఎఫ్ బృందాలు, గజ ఈతగాళ్ళు, ఫైర్‌సిబ్బందిని అందుబాటులో ఉంచుతున్నామని చెప్పారు. గణనాధుని నవరాత్రులు పూజించిన అనంతరం భక్తిశ్రద్ధలతో నిమజనం చేయుటకు సోమవారం మధ్యాహ్నం నుండి నిమజ్జనం చేసే క్రమంలో భక్తిశ్రద్ధలతో సాగసంపుటకు భక్తులు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. నిమజ్జనానికి పోలీసు బందోబస్తుతో సహా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా జరిగేలా ఉత్సవా కమిటీ సభ్యులు,గణేష్ మండల్ నిర్వాహకులు ప్రజలు సహకరించి కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కృష్ణవేణి, మునిసిపల్, విద్యుత్, ఇరిగేషన్, ఆర్ అండ్ బి, ఫిశరీస్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వేశ్వరయ్య విగ్రహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే నాయిని



**తరంగాలు ప్రతినిధి/ వరంగల్:**
సాంకేతిక రంగంలో విప్లవాలు సృష్టించి భారత దేశ గౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య అని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.ఆదివారం ఇంజనీర్స్ డే (శ్రీ మోక్షగుండం విశ్వశ్వరయ్య జయంతి )సందర్భంగా ఎమ్మెల్యే హనుమకొండలోని వరంగల్ జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్బంగా ఇంజనీర్ అధికారులతో కలిసి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఇంజనీర్లకు శుభాకాంక్షలు తెలియజేశారు.మహా నగర అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతున్న ఇంజనీర్లను అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ రాష్ట్ర పాలకమండలి సభ్యులు ఈ.వి. శ్రీనివాస్ రావు, ధర్మ శ్రీనివాస్ రెడ్డి, ఏ.కృష్ణా రావు, ఏ ఈ లు శంకరయ్య, ఇజిగిరి, సంఘనాయకులు చంద్రశేఖర్, శ్రీనివాస్ రావు, రిటైర్డ్ ఇంజనీర్లు శ్రీనివాస్ రావు, వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


# ఎన్ ఐ టి లో ఘనంగా ఇంజనీర్స్ డే



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**
ఎన్ఐటీ వరంగల్ పూర్వ విద్యార్థుల సంఘం,వరంగల్ చాప్టర్ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం అంబేద్కర్ లెర్నింగ్ సెంటర్‌లో ఇంజనీర్స్ డే వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎన్ఐటీ వరంగల్ మాజీ ప్రొఫెసర్ పాండురంగారావు హాజరయ్యారు.భారతరత్న, ప్రొఫెసర్ ఎం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి అతిథులు నివాళులర్పించారు. ఇంజనీర్ డే దినోత్సవం సందర్భంగా ఎన్ఐటీ వరంగల్ పూర్వ విద్యార్థుల సంఘం వరంగల్ చాప్టర్ అధ్యక్షుడు ప్రొఫెసర్ పులి రవికుమార్ అతిథులకు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. తరువాత,. ఎన్ఐటీ వరంగల్ పూర్వ విద్యార్థుల సంఘం, వరంగల్ చాప్టర్ కార్యదర్శి చంద్రగిరి శ్రీనివాస్ సమాజానికి ఇంజినీరింగ్ ప్రాముఖ్యతపై ప్రసంగించారు. "ఇటీవలి వరదల నుండి పాఠాలు" అనే అంశంపై సివిల్ ఇంజినీరింగ్ హెడ్ ప్రొఫెసర్ వెంకట రెడ్డి ప్రసంగించారు. "కాకతీయ వారసత్వం ప్రచారంలో ఎన్ఐటీ వరంగల్ పాత్ర" అనే అంశంపై ప్రొఫెసర్ పాండురంగారావు ప్రసంగించారు. ఈ సంస్థలోని ఇంజనీర్లు కాకతీయ వారసత్వం నుండి ఎంతో నేర్చుకోవచ్చని, సహకారం అందించగలరని ఆయన అన్నారు. ప్రాక్టికల్ లెర్నింగ్‌పై ఇంజినీర్లు దృష్టి సారించాలని ఆయన కోరారు. ప్రొఫెసర్ పులి రవి కుమార్, చంద్రగిరి శ్రీనివాస్, ప్రొఫెసర్ ఆనంద్ కిషోర్, ప్రొఫెసర్ వేణు వినోద్, వరంగల్ చాప్టర్ ప్రతినిధులు కార్యక్రమాన్ని కో ఆర్డినేట్ చేశారు.

# గణేశా ఉత్సవ కమిటీ సభ్యులకు రూ 5వేలు అందజేసిన

-ఎస్ఆర్ఆర్ ఇన్ఫ్రా డెవలపర్ అధినేత పరిపాటి శ్రీనివాస్ రెడ్డి..



**తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట:**
వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోనీ గణేశా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలను కమిటీ సభ్యులు భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఈ సంవత్సరం తనవంతుగా భగవంతుని కృపలో పాల్గొనాలని సదుద్దేశంతో, భగవంతుని ఆశీస్సులతో ఎస్ఆర్ఆర్ ఇన్ఫ్రా డెవలపర్ అధినేత పరిపాటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశానుసారం వారి టీం సభ్యులైన మధుకర్ రెడ్డి, కోమలగిరి రాము లు కలసి ఆదివారం రోజున గణపతి పూజలో పాల్గొనీ ఉత్సవ కమిటీ సభ్యులకు ఐదు వేల రూపాయల నగదును అందజేశారు.యువకులు భక్తి భావంతో ముందుకు వచ్చి గణపతి నవరాత్రులు చేయడం శుభ పరిణామంగా భావితరాలకు కూడా గణపతి నవరాత్రులు జరుపుకునే పద్ధతిని తెలియజేస్తున్నందుకు, గణపతి ఉత్సవ కమిటీని పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ ఆర్ టీ సభ్యులు, సురేందర్ రాథోడ్ ,సుధాకర్ తో పాటు ఉత్సవ కమిటీ సభ్యులు న్యాలం రాజు(చిన్న), విలాసాగరం వెంకన్న ముంజ కృష్ణ రాకేష్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి .






-ఉద్యమకారుల ఫోరమ్ చైర్మన్ చీమ శ్రీనివాస్,డాక్టర్ ,కృష్ణారావు.

**తరంగాలు/ఖమ్మం టౌన్/**
ఖమ్మం కు చేరుకున్న దక్షిణ తెలంగాణ ఉద్యమకారుల చైతన్య యాత్ర బృందం ,తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ప్రారంభించిన 33 జిల్లాల చైతన్య యాత్రలో భాగంగా దక్షిణ తెలంగాణ ఉద్యమకారుల యాత్ర బృందం ఆదివారం ఖమ్మంకు చేరుకున్న సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా ఉద్యమకారులు ఘన స్వాగతం పలికారు . ఉమ్మడి ఖమ్మం జిల్లా తెలంగాణ ఉద్యమకారుల ఫారం చైర్మన్ డాక్టర్ కె వి కృష్ణారావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ పాల్గొని మయూరి సెంటర్ అమరవీల స్థూపం వద్ద అమర వీరులకు నివాళులర్పించారు . అనంతరం ఈనెల 27వ తేదీన సికింద్రాబాద్ హరి హర కళ భవనంలో జరిగే ఉద్యమకారుల సన్మాన కార్యక్రమంకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు . ఉద్యమకారులందరికీ సన్మానం మరియు గుర్తింపు కార్డులను జారీ చేయడం జరుగుతుందని అన్నారు . కావున 33 జిల్లాల ఉద్యమకారులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ యాత్ర ముఖ్య ఉద్దేశం తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఉద్యమకారునికి 250 చదరపు గజాల స్థలం , పెన్షన్ 25 వేల రూపాయలు , ఉద్యమకారుల గుర్తింపు కార్డు లు జారీ చేయడంతో పాటు ఉద్యమకాల సంక్షేమ బోర్డు కు పదివేల కోట్లు బడ్జెట్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అన్నారు . ఉద్యమ పార్టీ మోసం చేసినప్పటికీ కాంగ్రెస్ పార్టీ న్యాయం చేస్తామని ఎన్నికల హామీ ఇచ్చారని , మేనిఫెస్టో లో కూడా పెట్టి అధికారంలోకి వచ్చి సంవత్సర కాలం గడచిపోతున్నప్పటికీ అతీ గతీ లేదని ఆవేదన వ్యక్తంచేశారు . తమ న్యాయమైన డిమాండ్లను నెరవర్చాలని లేని యెడల మరో పోరాటం తప్పదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు . అమరవీరుల స్తూపం వద్ద నుండి బాబురావు పెట్రోల్ బంక్ వరకు ర్యాలీగా వెళ్లారు . ఈ కార్యక్రమంలో అర్వపల్లి విద్యాసాగర్ , పసుపులేటి నాచరయ్య , పగడాల నరేందర్ , బచ్చుల పద్మాచారి , రవిచంద్ర చౌహన్ , షేక్ నాగుల్ మీరా , నందిగామ జానీ , మంచి కంటి నరేష్ , లింగన్న బోయిన సతీష్ , రాచమల్ల ఉమా యాదవ్ , రెడ్డి బోయిన వరలక్ష్మి , మోదుగు ఆశీర్వాదం , పాలకుర్తి కృష్ణ , కొప్పెర జానకి రాములు , భూక్య శ్రీనివాస్ నాయక్ , వసీం , నేలవెల్లి వెంకటేశ్వరరావు , అబ్బాస్ , కొండ్రు రజిని కాంత్ , బురాన్ , ఆసిఫ్ , దరిపల్లి వీరబాబు , సీతారాములు , భట్టు రాజేంద్ర నాయక్ , బెల్లంకొండ నాగేశ్వరావు , కర్ణాకర్ గౌడ్ , పెళ్లూరి విజయ్ కుమార్ , అడప ప్రవీణ్ , బాలిని భాస్కర్ రెడ్డి , దొడ్డ శ్రీనివాస్ రెడ్డి , ఎర్ర గంగాధర్ , కామనీ అనంతలక్ష్మి , ధనలక్ష్మి , స్వరూప , కృష్ణవేణి , పాగి వెంకన్న కళాబృందం తదితరులు పాల్గొన్నారు .

# నిరుపేద కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ



**తరంగాలు న్యూస్ -నర్సింహులపేట**

నర్సింహులపేట మండల కేంద్రంలోని పెద్ద నాగారం గ్రామంలో వరద బాధితులకు కాంగ్రెస్ నాయకుడు సయ్యద్ రఫీ పాషా దంపతులు నిరుపేద కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేసి ద్యాత్వాన్ని చాటుకున్నారు. గత కొన్ని రోజుల క్రితం భారీ వర్షం, వరద ప్రభావంతో ఇండ్లలోని వస్తువులు కొట్టుకపోవడంతో చలించి, తన సొంత ఖర్చులతో నిరుపేద కుటుంబాలకు నిత్యవసర సరుకులు ఆదివారం పంపిణీ చేశారు. మానవతా దృక్పథం తో నిత్యవసర సరుకులను పంపిణీ చేసిన సయ్యద్ రఫీ పాషా దంపతులకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు

## తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలిగా ఎన్నికైన చాకలి ఐలమ్మ ముని మనవరాలు చిట్యాల శ్వేత కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపిన

**-పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ ఎస్టీ సెల్ నాయకులు దరావత్ సురభి నాయక్**



**తరంగాలు/ పాలేరు ఆర్సీ:-**

తెలంగాణ వీరనారి భూమికోసం ముక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం దొరలను ఎదిరించిన సాయుధ పోరాట యోధురాలు అమర జీవి చాకలి ఐలమ్మ ముని మనవరాలును గుర్తించి చిట్యాల శ్వేతకు కీలకమైన పదవీ బాధ్యతలు అప్పగించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ,బహుజన బిడ్డను తెలంగాణ కమిషన్ సభ్యురాలిగా ఎన్నుకునందుకు ప్రజా పాలన సీఎం రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపిన పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ నాయకులు సురభి నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు

# జన వికాస ఆధ్వర్యంలో రామన్నగూడెం గ్రామం లో వైద్య శిబిరం




**తరంగాలు న్యూస్ -నర్సింహులపేట**

నర్సింహులపేట మండలంలోని రామన్నగూడెం గ్రామంలో ఆదివారం జన వికాస కోఆర్డినేటర్ సుకన్య ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. తొర్రూర్ లోని మెడికేర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ యాజమాన్యం ఆధ్వర్యంలో జ్వరం బారిన పడిన వారి నుండి రక్త నమూనాలు సేకరించి, పరీక్షించి పంపిణీ చేశారు . సీజనల్ వ్యాధుల తోటి జ్వరాలు బారిన ఎంతోమంది పడుతున్న సమయంలో వైద్య ఆరోగ్య శిబిరాన్ని పెట్టి బీపీ,షుగర్ టెస్ట్ నిర్వహించి ఉచిత మందులు పంపిణీ చేసిన మెడికేర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఈ కార్యక్రమంలో డాక్టర్ నరేష్, సందీప్, చరణ్, సంధ్య, కవిత, ఉమా అజయ్ ఆప్టికల్ స్వామి గ్రామపంచాయతీ కార్యదర్శి సాయి కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ బోడపట్ల నర్సయ్య, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# యాకాంబ్రం చిత్రపటానికి బిఆర్ఎస్ నాయకుల నివాళి



**తరంగాలు ప్రతినిధి/ రాయపర్తి:**

రాయపర్తి మండలం కొండూరు గ్రామ యూత్ నాయకులు పాము రాజు, శ్రీకాంత్ ల తండ్రి పాము యాకాంబ్రం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు.మాజీ మంత్రి, పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు రాయపర్తి మండల బిఆర్ఎస్ నాయకులు ఆదివారం యాకాంబ్రం దశదినకర్మ (పదవరోజు)కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,కొండూరు గ్రామ తాజా మాజీ ఉప సర్పంచ్ కొమ్ము రాజు,కొండూరు గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి నేరెళ్ల మహేష్,మండల యూత్ నాయకులు కొమ్ము కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# శాంతియుత వాతావరణంలో నవరాత్రి వేడుకలు జరుపుకోవాలి

**-నిర్దేశించిన సమయానికే విగ్రహాల నిమజ్జనం పూర్తి చేయాలి**
**-డీజే లకు అనుమతి లేదు పెడితే కఠిన చర్యలు తప్పవు**
**-ఎస్ఐ మాలోత్ సురేష్**



**తరంగాలు న్యూస్ ౹నర్సింహులపేట**

నవరాత్రి వేడుకలలో డీజేలకు అనుమతి లేదు అని, శాంతియుత వాతావరణంలో నవరాత్రి వేడుకలు జరుపుకోవాలని నర్సింహులపేట ఎస్ఐ మాలోత్ సురేష్ అన్నారు. నవరాత్రి వేడుకల సందర్భంగా మండపాల్లో నిమజ్జనం రోజున డీజేలకు అనుమతి లేదని అన్నారు. అనుమతి లేకుండా డీజే మండపాల్లో కానీ నిమజ్జనం రోజున ఉపయోగిస్తే డీజే వారితో పాటు మండపాల నిర్వాహకులపై కేసు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటికే మండలంలో డీజే యజమానులకు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగిందన్నారు. నిర్దేశించిన సమయానికే విగ్రహాల నిమజ్జనం పూర్తి చేయాలి.. గణేష్ నిమజ్జనం రోజున గణేష్ శోభయాత్ర రాత్రి 7 లోపు పూర్తి అయ్యేలా భక్తులు , గణేష్ మండపాల నిర్వాహకులు సహకరించాలని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారి పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# వసతి గృహాల్లో విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**-జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**



**తరంగాలు ప్రతినిధి/వరంగల్ :**

వసతి గృహాల విద్యార్థుల ఆరోగ్యం,ఆహారం,చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదాసూచించారు.ఆదివారం వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని ప్రభుత్వ బాలికల వసతి గృహం,కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ వెనుకబడిన బాలుర వసతి గృహాన్నీ, ప్రభుత్వ ఎస్సీ బాలుర వసతి గృహాలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు.పాఠశాలలలో వసతి గృహాల్లో ఏర్పాటుచేసిన కంప్లైంట్ బాక్స్ తాళాలను తీసి విద్యార్థులు పెట్టెలో వేసిన ఫిర్యాదులను కలెక్టర్ ఈ సందర్భంగా పరిశీలించారు.విద్యార్థులతో కలిసి హాస్టల్ తరగతి గదులను పరిసరాలను,వంట గదిని కలెక్టర్ పరిశీలించి, వార్డెన్ల, సిబ్బంది వివరాలను విద్యార్థులతో అడిగి తెలుసుకున్నారు. సంబంధించిన హాజరు రిజిస్టర్లను పరిశీలించారు. కిచెన్, డైనింగ్ హాల్, స్టోర్ రూమ్‌లో ఉన్న సరకులను, స్టాక్ రేజిస్టర్లను పరిశీలించారు. వసతి గృహంలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భం గా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా మాట్లాడుతూ భోజనం నాణ్యత ప్రమాణాలు పాటిస్తున్నట్లు విద్యార్థులు తెలిపారని చెప్పారు. జిల్లాలోని అన్ని వసతి గృహాలను సందర్శించి విద్యార్థుల సమస్యలను పరిష్కరించేందు మొదటి ప్రాధాన్యతన ఇసస్తున్నట్లు తెలిపారు.విద్యార్థులకు రుచికరమైన భోజనాన్ని అందించాలని ఈ సందర్భంగా అధికారులకు ఆదేశించారు. విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సూచించారు. కలెక్టర్ వెంట స్థానిక తహాశీల్దార్ వెంకటస్వామి, వార్డెన్లు తదితరులు ఉన్నారు.







# ముస్లిం సోదరులకు మీలాద్ ఉన్ నబి శుభాకాంక్షలు

**-టీపీసీసీ గీత సెల్ సెక్రటరీ సెక్రటరీ రావుల వెంకట రమేష్ గౌడ్.**



**తరంగాలు ప్రతినిధి/ వరంగల్ :**

మహమ్మద్ ప్రవక్త జన్మదిన ముస్లింలకు పవిత్రమైన రోజు కాబట్టి మిలాద్ ఉన్ నబీ పండుగను ముస్లింలు ఘనంగా జరుపుకోవాలని టీపీసీసీ గీత సెల్ సెక్రటరీ సెక్రటరీ రావుల వెంకట రమేష్ గౌడ్ తెలిపారు. ప్రవక్త బోధనలు యావత్ ప్రపంచానికి దిక్సూచి లాంటివని కొనియాడారు. ముస్లింల సామాజిక, ఆర్థిక అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలోని ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని అన్నారు. మిలాద్ ఉన్ నబి పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు తెలిపారు.

**సీఎం రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు**

మోడల్ స్కూల్ టీచర్ల 11 ఏళ్ల కల సాకారం చేసి బదిలీల ప్రక్రియ ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు టిపిసిసి గీతా సెల్ సెక్రెటరీ రావుల వెంకట రమేష్ గౌడ్ తెలిపారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో మోడల్ స్కూల్ టీచర్లు తమకు బదిలీలు నిర్వహించాలని ఎన్నోసార్లు ఆందోళనలను చేసిన గత రాక్షస ప్రభుత్వం ఏనాడు పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు 2013లో ఉద్యోగంలో చేరినప్పటి నుంచి ఒకే దగ్గర పని చేస్తున్న వారంతా కీలక నిర్ణయం తీసుకున్న ప్రభుత్వం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం మోడల్ స్కూల్ టీచర్లు సమస్యల పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు 11 ఏళ్ల మోడల్ స్కూల్ టీచర్ల సమస్యకు పరిష్కారం చూపిన సీఎం రేవంత్ రెడ్డి కి మోడల్ స్కూల్ టీచర్ల పక్షాన కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు వెంకట రమేష్ గౌడ్ తెలిపారు.

# లింగాల సుధీర్ రెడ్డిని పరామర్శించిన ఆరూరి



**తరంగాలు ప్రతినిధి/ వరంగల్ :**

మహబూబాబాద్ నియోజకవర్గం గూడూరు మండలం మదనపురం గ్రామానికి చెందిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లింగాల సుధీర్ రెడ్డి కాలు కి ఇటీవల శస్త్రచికిత్స జరిగి ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటున్నాడు. విషయం తెలుసుకున్న బిజెపి నాయకులు,వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్‌వారి ఇంటికి వెళ్లి సుధీర్ రెడ్డి ని పరామర్శించారు.వీరి వెంట బీరవేల్లీ భరత్ కుమార్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, తులసి రామ్ నాయక్, తదితరులు ఉన్నారు.

# టీపీసీసీ చీఫ్ ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరైన

**-వర్ధన్నపేట కాంగ్రెస్ నాయకులు...**



**తరంగాలు ప్రతినిధి/ వర్ధన్నపేట :**

వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ప్రమాణ స్వీకారోత్సవంలో వర్ధన్నపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, వరంగల్ జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎండి చోటు, జిల్లా కాంగ్రెస్ నాయకులు పోశాల వెంకన్న గౌడ్, కిసాన్ సెల్ నాయకులు గుజ్జ రవీందర్ రెడ్డి, మైనార్టీ సెల్ నాయకులు ఎండి అక్బర్,మాజీ సర్పంచ్ సాయికుమార్, ఎండి వలి పాషా తదితరులు పాల్గొన్నారు.

# నేడు ట్రై సిటీ పరిధిలో ట్రాఫిక్ ఆంక్షలు

**-వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**



**తరంగాలు ప్రతినిధి/ వరంగల్ :**
వరంగల్, హన్మకొండ,కాజీపేట ట్రై సిటి పరిధిలో వినాయక నిమజ్జనం సందర్భంగా నగరంలో శోభాయాత్ర నిర్వహించబడుతుంది.కావున నగరంలో పెద్ద స్థాయిలో నిమజ్జనానికి విగ్రహాలను తరలించే మార్గాల్లో ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ఉండేందుకుగాని ట్రై సిటి పరిధిలో వాహనాలకు ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లుగా వరంగల్ పోలీస్ కమిషనర్ ఎసిపి.వెల్లడించారు.
ట్రాఫిక్ ఆంక్షల్లో భాగంగా నేడు అనగా 16-09-2024 మధ్యాహ్నం 12.00 నుండి రేపు అనగా తేది 17-09-2024 ఉదయం 10.00 గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలుకోనసాగుతాయి.

**భారీ వాహనాలకు ట్రాఫిక్ ఆంక్షలు.**

1.ములుగు,భూపాలపల్లి వైపు నుండి వచ్చు భారీ వాహనములు హైదరాబాద్ కు వెళ్ళవలసినవి ఆరెపల్లి వద్ద ఔటర్ రింగ్ రోడ్డు నుండి వెళ్ళవలెను.మరియు భూపాలపల్లి పరకాల నుండి ఖమ్మం వెళ్ళవలసినవి ఆరేపల్లి వద్ద ఔటర్ రింగ్ రోడ్డు నుండి కరుణాపురం, మడికొండ, కడిపికొండ, నాయుడు పెట్రోల్ పంపు నుండి వెళ్ళవలెను.
2.భూపాలపల్లి మరియు పరకాల నుండి వచ్చు భారీ వాహనాలు నర్సంపేట వైపు వెళ్ళవలసినవి కొత్తపేట, రెడ్డిపాలెం, జాన్పీరిలు గొర్రెకుంట నుండి వెళ్ళవలెను.
3.సిటి లోపలికి వచ్చు భారీ వాహనములు సిటి అవతల ఆపుకోవలెను. నిమజ్జన సమయంలో ఎలాంటి వాహనములు సిటి లోపలికి అనుమతించబడవు.

**వరంగల్ నగరంలో తిరుగు అన్ని రకాల వాహనాలకు ట్రాఫిక్ ఆంక్షలు:**

4.ములుగు మరియు పరకాల వైపు నుండి వచ్చే బస్సులు వయా పెద్దమ్మగడ్డ నుండి కెయుసి, సి.పి.ఓ. అంబేద్కర్ సెంటర్, ఏషియన్ శ్రీదేవి మాల్ మీదుగా బస్టాండ్కు చేరుకోవాల్సిఉంటుంది.
5.హన్మకొండ బస్టాండ్ నుండి బయలుదేరి ములుగు వైపు, కరీంనగర్ వైపు వెళ్ళు బస్సులు వయా ఏషియన్ శ్రీదేవి మాల్, అంబేద్కర్ సెంటర్, సి.పి.ఓ ద్వారా కెయుసి, జంక్షన్ మీదుగా వెళ్ళవలెను.
6.హన్మకొండ బస్టాండ్ నుండి బయలుదేరి నర్సంపేట, కొత్తగూడెం, భద్రాచలం, తొర్రూరు, ఖమ్మం వైపు వెళు ్ళ బస్సులు వయా బాలసముద్రం, అదాలత్, హంటర్ రోడ్ మీదుగా వెళ్ళవలెను.
7.వరంగల్ బస్టాండ్ నుండి హన్మకొండ వైపు వచ్చు బస్సులు చింతల్ బ్రిడ్జి నుండి రంగశాయిపేట్ మీదుగా నాయుడు పెట్రోల్ పంప్ సెంటర్, ఉర్సుగుట్ట, అదాలత్, బాలసముద్రం రోడ్ మీదుగా హన్మకొండకు చేరుకోవాలి.

**వినాయక నిమజ్జన వాహనాలకు ట్రాఫిక్ ఆంక్షలు:**

8.సిద్దేశ్వర గుండంలో నిమజ్జనం చేయు విగ్రహాలు 6 అడుగుల ఎత్తు వరకు ఉండి ట్రాక్టర్ మరియు టాటా ఏస్ లలో వచ్చే వాటిని మాత్రమే అనుమతించడం జరుగుతుంది మరియు అట్టి శోభాయాత్ర హంటర్ రోడ్, అదాలత్, సీపీ ఓ , హన్మకొండ చౌరస్తా, బాలాంజనేయ స్వామి టెంపుల్ మీదుగా వెళ్లి నిమజ్జనం అనంతరం వయా శాయంపేట మీదుగా తిరిగి వెళ్ళవలెను.
9.హనుమకొండ కు చెందిన భారీ వినాయక విగ్రహాలు కోట చెరువు లేదా చిన్న వడ్డేపల్లి చెరువులో నిమజ్జనం కు వెళ్ళవలెను.
10.కోట చెరువు వైపు నిమజ్జనం కొరకు వెళ్ళే వాహనాలు పెద్దమ్మగడ్డ, ములుగు జంక్షన్, యం.జి.యం, ఆటోనగర్ మీదుగా కోటచెరువుకు వెళ్ళవలెను, కోట చెరువులో వినాయక విగ్రహ నిమజ్జన అనంతరం వాహనాలు హనుమాన్ జంక్షన్ , పెద్దమ్మగడ్డ నుండి కేయూసి జంక్షన్ మీదగా తిరిగి వెళ్ళవలెను.
11.ఎక్సైజ్ కాలనీ, రెవెన్యూ కాలనీ మరియు వడ్డేపల్లి ప్రాంతాల నుండి వచ్చే వినాయక విగ్రహాలు అన్ని బంధం చెరువులో నిమజ్జనం చేయవలెను.
12. చిన్న వడ్డేపల్లి చెరువులో నిమజ్జనం చేయు విగ్రహాలు కాశిబుగ్గ, పోచమ్మ మైదాన్, దేశాయిపేట మీదుగా వెళ్లి నిమజ్జనం అనంతరం వయా ఎనుమాముల మార్కెట్ నుండి కాశిబుగ్గ మీదుగా తిరిగి వెళ్లాలని వెల్లడించారు.

# అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన

**-రాయపర్తి ఎస్ఐ శ్రావణ్ కుమార్**



**తరంగాలు ప్రతినిధి/ రాయపర్తి :**
రాయపర్తి మండలం కొండూరు గ్రామంలో మత్స్యపారిశ్రామిక సహకార సంఘం కమ్యూనిటీ హాల్ వద్ద అన్న ప్రసాద కార్యక్రమాన్ని మాజీ సర్పంచ్ కర్ర సరితా రవీందర్ రెడ్డి ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి రాయపర్తి ఎస్ ఐ శ్రవణ్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా గణపతిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం మాజీ సర్పంచ్ కర్ర సరితా రవీందర్ రెడ్డి లతో కలిసి అన్న ప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గణేష్ మండప నిర్వాహకులు ఎస్సై శ్రవణ్ కుమార్ కు శాలువా కప్పి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, గ్రామ పార్టీ అధ్యక్షులు దేశబోయిన ఉపేందర్, సత్యనారాయణ రావు, పోలినేని శ్యామ్ రావు గ్రామస్తులు ఆవుల కేశవ రెడ్డి, ఎనబోతుల దేవేందర్, పుల్ల ఎల్లగౌడ్, మండల సంతోష్ మత్స్యపారిశ్రామిక సహకార సంఘం సభ్యులు డోలి సారంగం, పూస కుమార్, భాషాబోయిన కర్ణాకర్,ముత్యాల అజయ్, పందెబోయిన దుర్గయ్య,గోనెల అనిల్,యాట అజయ్,భాషాబోయిన దామోదర్,పూస రాకేష్, భాషాబోయిన ఉమేష్, శాస్త్రబోయిన హరీష్, ముత్యాల అనిల్, పూస అజయ్, యాట రాకేష్, రాజు, సాయి, గణేష్, తదితరులు పాల్గొన్నారు.



# "కె సి ఆర్ ప్రభుత్వం ఉన్నత విద్య ను పూర్తిగా అశ్రద్ధ చేసి, ప్రైవేటు విశ్వవిద్యాలయాలకు ఎర్ర తివాచీ పరిచారు

**-ప్రభుత్వ ఉన్నత విద్యా రంగాన్ని అంపశయ్య మీదికి పంపారు**
**-ప్రొఫెసర్ కోదండరాం**




**హైదరాబాద్ తరంగాలు**
"తెలంగాణా ఉన్నత విద్యా రంగాన్ని పునర్నిర్వచించడం"అనే అంశంపై తెలంగాణా అభివృద్ధి ఫోరం ఒక ఆలోచనాత్మక చర్చా వేదిక ను, హైదరాబాద్ అఫ్జల్ గంజ్ లోని స్టేట్ సెంట్రల్ లైబ్రరీ లో నిర్వహించింది. అట్టి సమావేశాన్ని ముఖ్య అతిథిగా హాజరైన ఆచార్య కోదండరామ్ ప్రారంభించారు.రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ రియాజ్, ఎమ్ ఎల్ సి (ఉపాధ్యాయ) నర్సి రెడ్డి తమ సందేశాలు అందించారు. రాష్ట్ర ఉన్నత విద్యా రంగాన్ని పట్టి పీడిస్తున్న పలు అంశాలను వారు నిశితంగా చర్చించారు. ఇంకా రాష్ట్ర ఉన్నత విద్యా రంగ బాధ్యులు, ఆచార్యులు, ఎన్ జి ఓ ల ప్రతినిధులు తమ తమ అభిప్రాయాలను, వ్యవస్థ మెరుగుదలకు నిర్మాణాత్మక సూచనలను అందించారు. హాజరైన ప్రతినిధులు అందరూ ప్రభుత్వ విద్యా రంగాన్ని ప్రైవేటు రంగ ఆధిపత్యం నుండి తక్షణమే విముక్తం చేయాల్సిన ఆవశ్యకతను ముక్త కంఠంతో నొక్కి వక్కాణించారు. ప్రభుత్వ విద్యా రంగాన్ని బలోపేతం చేసేందుకు నిధులు కేటాయించాలని, నియామక ప్రక్రియలను క్రమబద్ధీకరణ చేయాలని సూచించారు. ఎమ్ ఎల్ సి లు ప్రొఫెసర్ కోదండరాం, నర్సి రెడ్డి కె సి ఆర్ ప్రభుత్వం ఏ విధంగా ప్రభుత్వ విద్యా రంగాన్ని నిర్వీర్యం చేసింది వివరించారు. వారు తెలంగాణా డెవలప్మెంట్ ఫోరం ప్రయత్నాలను అభినందించారు. విద్యా, వైద్య, నీటి పారుదల రంగాల మెరుగుదలకు తెలంగాణా డెవలప్మెంట్ ఫోరం చేస్తున్న కృషిని ప్రశంసించారు. తెలంగాణా డెవలప్మెంట్ ఫోరం సంస్థాపక సభ్యులు డాక్టర్ గోపాల్ రెడ్డి గాదె (యు ఎస్ ఎ) ఫోరం 1999 నుండి ఫోరం చేస్తున్న కార్యక్రమాల నివేదిక సమర్పించారు. తెలంగాణా డెవలప్మెంట్ ఫోరం భారత్ ఛైర్మన్ ఎమ్ వి గోనా రెడ్డి, అధ్యక్షులు రాజేశ్వర్ ప్రభుత్వ పాఠశాల కోసం "సైన్స్ లాబ్ ఆన్ వీల్స్" అనే కార్యక్రమాన్ని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యా రంగ నాయకులు జి వెంకట రెడ్డి, డాక్టర్ పిచ్చయ్య, కత్తి వెంకటస్వామి, శ్రీనివాస చారి, మెరుగు భాస్కర్ రెడ్డి, ఆచార్య లక్ష్మణ్ రావు, డాక్టర్ నార్సింగ్, డాక్టర్ నర్సింహా, డిపి రెడ్డి రణధీర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన మినీ గురుకులంలో విద్యార్థులతో పనిచేయించడంపై విచారించాలి


**-బాధ్యులపై చర్య తీసుకోవాలి**
**-సిఐటీయు డిమాండ్!**




**రైల్వే కోడూరు తరంగాలు**
అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు అనంతరాజుపేట వద్ద ఉండే మినీ గిరిజన గురుకుల పాఠశాల విద్యార్థుల చేత, బాల కార్మికుల్లాగా, పనులు చేయించడం పై, విచారించి పాఠశాల హెచ్ఎంపై చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్ ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. మంచి చదువుల కోసం గిరిజన పిల్లలను చదువుల కోసం పంపితే అక్కడ పాఠశాల మేనేజ్మెంట్ పిల్లల చేత బాల, వంటలు చేయించడం, బోకులు కడిగించడం, కసువు ఊడ్చటం, తదితర పనులను బాల కార్మికులుగా పనిచేస్తున్నారని, ఆరోపించారు. ఈ విషయాలు సోషల్ మీడియాలోనూ, పత్రికలను వార్తలు వస్తున్నా జిల్లా ఉన్నతాధికారులు పట్టించుకోకపోవడం అన్యాయం దుర్మార్గమని విమర్శించారు. వంట మాస్టర్ లేకపోతే, వెంటనే నియమించాలని, లేకుంటే బయట వారితో కాంటాక్ట్ వర్కర్స్ తో పనులు చేయించుకోవాలని, చదువుకొని వచ్చిన పిల్లలు విద్యార్థులతో ఎలా పనిచేస్తారని ప్రశ్నించారు. అక్కడ హెచ్ఎం వారానికి ఒక రోజు వస్తారని తెలిపారు. నాణ్యమైన భోజనం పెట్టాలని డిమాండ్ చేశారు. టీచర్ల కొరత కూడా ఉందని, గత కరోనాలో జీతాలు కూడా చెల్లించలేదని తెలిపారు. నైట్ వాచ్మెన్ కూడా లేరన్నారు. గతంలో వైద్యం అందక అనుమానాస్పద తో ఓ గిరిజనబాలిక చనిపోయిందని గుర్తు చేశారు. వెంటనే జిల్లా కలెక్టర్ డీఈవో జోక్యం చేసుకొని. ఈ విషయాలు పై విచారణ జరపాలని, బాధ్యులపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే విద్యార్థి సంఘాలతో కలిసి ఆందోళన చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. సిఐటియమండల కమిటీ సహాయ కార్యదర్శి నగరపాటి ఆనంద్ పాల్గొన్నారు.

# ప్రజా పాలన వేడుకలు ఘనంగా నిర్వహించాలి

**-జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**



**వికారాబాద్ తరంగాలు**
తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు అధికారులు అన్ని చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. ఆదివారం సాయంత్రం టేలి కాన్ఫరెన్స్ ద్వారా అన్ని శాఖల అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ నెల 17న తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం కలెక్టరేట్ ఆవరణలో ఘనంగా నిర్వహించేదుకు చేపట్టాల్సిన కార్యక్రమాలపై ఆయా శాఖల వారీగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇండిపెండెన్స్ డే ఏర్పాట్లు ఎలా చేశామో అదే తరహా లో జిల్లాలో ప్రజా పాలన వేడుకలు నిర్వహనకు వేదిక, సిట్టింగ్ ఏర్పాట్లను పక్కాగా చేసుకోవాలని అన్నారు. ముఖ్య అతిధుల ఆగమనం, పోలీస్ గౌరవ వందనం స్వీకరించడం, తెలంగాణ జాతీయ సాంగ్ ప్లే చేయడం, జిల్లా అభివృద్ధి పై స్పీచ్ ఏర్పాటు, త్రాగునీటి ఏర్పాట్లు చేయాలన్నారు. మండల, గ్రామ పంచాయతీ పరిది లో ఉండే అధికారులు ప్రజా పాలన దినోత్సవం ఏర్పాట్లు చేయాలనీ, ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా వేడుకలు సజావుగా జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ప్రొటోకాల్ ను అనుసరిస్తూ అతిథులకు ఆహ్వానాలు పంపాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తూ, వేడుకలు విజయవంతం అయ్యేలా చూడాలన్నారు. జాతీయ భావన పెంపొందేలా విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ టేలి కాన్ఫరెన్స్ లో తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుధీర్, ఆర్ డి ఓ వాసు చంద్ర, మండల స్పెషల్ అధికారులు, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిమజ్జన ఏర్పాట్లు వెంటనే పూర్తి చేయాలి.

**-జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రకాష్**



**జగిత్యాల తరంగాలు**
రెండు రోజులపాటు జరిగే నిమజ్జన కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ సూచించారు.జగిత్యాల పట్టణంలోని చింతకుంట చెరువు వద్ద నిర్వహించే వినాయక నిమజ్జన ఏర్పాట్లను ఆదివారం జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్,జిల్లా ఎస్పి అశోక్ కుమార్, ఆర్డీవో మధుసుదన్ మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి పరిశీలించారు ఈ సందర్భంగా కలెక్టర్ సత్య ప్రసాద్ నిమజ్జనం వేడుకల్లో ఎలాంటి అపశృతులు దొరలకుండా అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించారు. గజ ఈతగాళ్లను, లైటింగ్ సిస్టం, క్రేన్లు ఇతర యంత్ర సామాగ్రిని అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి రఘు చందర్,సీఐ వేణుగోపాల్ మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య మున్సిపల్ అధికారులు, తదితరులు ఉన్నారు.